# నిజం చెపుతాం

Nijam Cheputham — తెలుగు దినపత్రిక

సూర్యాపేట | శనివారం | 15-02-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక: 02 | పేజీలు: 4 | వెల: రూ.1/-


### అమరావతికి బ్రాండ్ అంబాసిడర్లు...

రాష్ట్ర రాజధాని అమరావతికి బ్రాండ్ అంబాసిడర్లను నియమించాలని కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వ అనుమతితో వివిధ స్థాయిల్లో బ్రాండ్ అంబాసిడర్లను నియయమించుకునేలా కార్యాచరణ రూపొందించనున్నారు. సుస్థిరత, అభివృద్ధి, ఆవిష్కరణ, సామాజిక స్థితి ప్రాతిపదికన బ్రాండ్ అంబాసిడర్లుగా ఎంపిక చేయనున్నారు. .

### పూజా ఖేద్కర్ కు సుప్రీంకోర్టులో స్వల్ప ఊరట

ఐఏఎస్ ట్రైనీ అధికారి పూజా ఖేద్కర్ కు సుప్రీంకోర్టు స్వల్ప ఊరటను కల్పించింది. మార్చి 17 వరకు ఆమెను అరెస్ట్ చేయవద్దని ఆదేశాలు జారీ చేసింది. అయితే విచారణకు సహకరించాలని పూజకు సూచించింది. 2022 యూపీఎస్సీ పరీక్షల్లో పూజా ఖేద్కర్ తప్పుడు కుల, అంగవైకల్య ధృవపత్రాలను సమర్పించి ఐఏఎస్ కు ఎంపికైన సంగతి తెలిసిందే.



- పధాని మోదీకి Our Journey Together పుస్తకాన్ని గిఫ్ట్ గా ఇచ్చిన ట్రంప్
- ఈ బుక్ లో 'హౌడీ మోదీ', 'నమస్తే ట్రంప్' కార్యక్రమాల తాలూకు ఫొటోలు
- పుస్తకంపై 'మిస్టర్ ప్రైమ్ మినిస్టర్, యూ ఆర్ గ్రేట్' అని రాసి, సంతకం చేసి ఇచ్చిన ట్రంప్

## మిస్టర్ ప్రైమ్ మినిస్టర్.. యూ ఆర్ గ్రేట్'..

**ప్రధాని మోదీకి ప్రత్యేక బహుమతి ఇచ్చిన ట్రంప్**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత ప్రధాని నరేంద్ర మోదీకి ప్రత్యేక బహుమతి అందజేశారు. '%ాబతీ జీశీబతీఅవం ుశీస్త్రవ్ష్ట్రవతీ%' అనే పుస్తకాన్ని ప్రధానికి అధ్యక్షుడు గిఫ్ట్‌గా ఇచ్చారు. ఈ బుక్ పై 'మిస్టర్ ప్రైమ్ మినిస్టర్, యూ ఆర్ గ్రేట్' అని రాసి, ట్రంప్ సంతకం చేసి ఇచ్చారు. 320 పేజీల ఈ పుస్తకంలో 'హౌడీ మోదీ', 'నమస్తే ట్రంప్' కార్యక్రమాల తాలూకు ఫొటోలను పొందుపరిచారు.ఇక 2019లో హ్యూస్టన్‌లోని ఒక ఫుట్‌బాల్ స్టేడియంలో జరిగిన 'హౌడీ మోదీ' ర్యాలీకి 50,000 మందికి పైగా భారతీయ అమెరికన్లు హాజరైన విషయం తెలిసిందే. ఈ ర్యాలీలో మోదీ, ట్రంప్ ఇద్దరూ ప్రసంగించారు. ఐదు నెలల తర్వాత ఫిబ్రవరి 2020లో అహ్మదాబాద్ లోని ప్రపంచంలోనే అతిపెద్ద క్రికెట్ స్టేడియంలో 'నమస్తే ట్రంప్' కార్యక్రమం జరిగింది. ఈ రెండు భారీ ఈవెంట్లకు సంబంధించిన ఫొటోలను మోదీకి ట్రంప్ గిఫ్ట్ ఇచ్చిన బుక్ లో హైలైట్ చేశారు. అలాగే ట్రంప్ మొదటి అధ్యక్ష పదవీ కాలం నాటి ఐకానిక్ క్షణాల తాలూకు ఫొటోలను కూడా పొందుపరచడం జరిగింది. కాగా, ఈ పుస్తకం అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ ఇండియా వెబ్‌సైట్‌లలో సుమారు రూ. 6,000 ధరతో అందుబాటులో ఉంది. అలాగే ట్రంప్ స్టోర్ లో 100 డాలర్లకు అందుబాటులో ఉందని నివేదికలు తెలిపాయి.



## కులాల లెక్కలను పక్కాగా తేల్చాం

**నేను ఆఖరి 'రెడ్డి' ముఖ్యమంత్రిని అయినా ఫర్వాలేదు**

**కుల గణన జరిగితే చట్ట ప్రకారం రిజర్వేషన్లు సాధించుకోవచ్చు**

- రాహుల్ గాంధీ ఇచ్చిన మాట మేరకు కుల గణన చేపట్టామన్న రేవంత్ రెడ్డి
- క్రమశిక్షణ కలిగిన సీఎంగా బాధ్యత తీసుకున్నానని వెల్లడి
- కార్యకర్తగా మిగిలిపోయేందుకు సిద్ధం
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్, ఫిబ్రవరి14 నేను ఆఖరి 'రెడ్డి' ముఖ్యమంత్రిని అయినా ఫర్వాలేదని, కానీ తమ నాయకుడు రాహుల్ గాంధీ ఇచ్చిన మాటను నిలబెట్టేందుకు క్రమశిక్షణ కలిగిన ముఖ్యమంత్రిగా బాధ్యతను తీసుకున్నానని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కుల గణన సందర్భంగా కులాల లెక్కలను పక్కాగా తేల్చామని, మా నాయకుడి ఆదర్శాన్ని నిలబెట్టేందుకు నేను కార్యకర్తగా మిగిలేందుకుకూడాసిద్ధమేననివ్యాఖ్యానించారు. హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో నిర్వహించిన కుల గణన, ఎస్సీ వర్గీకరణపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌లో ముఖ్యమంత్రి మాట్లాడుతూ, నా కోసమో, నా పదవి కోసమో కుల గణన చేయలేదన్నారు. కులాల లెక్కలను పక్కాగా తేల్చామని ఆయన అన్నారు. ఇదీ తన నిబద్ధత అన్నారు. కొందరు ఆరోపిస్తున్నట్లుగా కుల గణనలో ఎలాంటి పొరపాటు జరగలేదన్నారు. కుల గణన సర్వేను తప్పుబడితే బీసీలు శాశ్వతంగా నష్టపోతారని ఆందోళన వ్యక్తం చేశారు.

దేశవ్యాప్తంగా కుల గణన జరగాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీని తమ పార్టీ నాయకుడు రాహుల్ గాంధీ పార్లమెంటులో నిలదీశారని ఆయన అన్నారు. కుల గణన సర్వే జరగకూడదని మోదీ, కేసీఆర్ కలిసి కుట్ర చేస్తున్నారని ధ్వజమెత్తారు. మోదీ పుట్టుకతో బీసీ కులస్థుడు కాదని, ఆయన ముఖ్యమంత్రి అయ్యాక గుజరాత్‌లో తన కులాన్ని బీసీలోకి తీసుకువచ్చారని ఆయన అన్నారు. మోదీ పేరుకే బీసీ అని, వ్యక్తిత్వం మాత్రం అగ్ర కులమే అని విమర్శించారు.

## మహా కుంభమేళాకు.... 50 కోట్లు దాటిన భక్తులు

**జనవరి 29న మౌని అమావాస్య రోజు అత్యధికంగా వచ్చిన భక్తులు**

- అమెరికా, రష్యా, ఇండోనేషియా, బ్రెజిల్, పాక్, బంగ్లాదేశ్ జనాభా కంటే కుంభమేళా భక్తులు ఎక్కువ అన్న ప్రభుత్వం
- ఒక్కరోజే 8 కోట్ల భక్తుల పుణ్యస్నానాలు



ఉత్తర ప్రదేశ్,ఫిబ్రవరి14 ఉత్తర ప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్ కుంభమేళాకు ఇప్పటి వరకు వచ్చిన భక్తుల సంఖ్య 50 కోట్లు దాటిందని ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం వెల్లడించింది. భారత్, చైనా మినహా మిగిలిన ప్రపంచ దేశాల జనాభాను దాటేసినట్లు తెలిపింది. కుంభమేళాలో పుణ్యస్నానాలు ఆచరించిన వారి సంఖ్య అమెరికా, రష్యా, ఇండోనేషియా, బ్రెజిల్, పాకిస్థాన్, బంగ్లాదేశ్ దేశాల జనాభా కంటే ఎక్కువ అని తెలిపింది. శుక్రవారం సాయంత్రానికి ప్రయాగ్‌రాజ్ వచ్చిన భక్తుల సంఖ్య 50 కోట్లు దాటిందని ప్రభుత్వం తెలిపింది. మానవ చరిత్రలో ఏ మతపరమైన, సాంస్కృతిక లేదా సామాజిక కార్యక్రమంలో కూడా ఈ స్థాయిలో జనం పాల్గొనలేదని తెలిపింది. ఈరోజు ఉదయం నుంచి సాయంత్రం 6 గంటల వరకు 92 లక్షల మంది భక్తులు తరలి వచ్చినట్లు తెలిపింది. జనవరి 29న మౌని అమావాస్య రోజు దాదాపు 8 కోట్ల మంది భక్తులు వచ్చినట్లు ప్రభుత్వం తెలిపింది.

## తెలంగాణ ఉద్యమంపై లోతైన చర్చ జరగాలి

- దేవేందర్ గౌడ్ రచించిన పుస్తకావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి
- తెలంగాణ ఉద్యమంపై సమగ్రమైన పుస్తకాలు రావాలన్న రేవంత్ రెడ్డి
- ఉద్యమంలో దేవేందర్ గౌడ్ ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్నారు



హైదరాబాద్,ఫిబ్రవరి14,(నిజం చెపుతాం) తెలంగాణ ఉద్యమంపై లోతైన చర్చ జరగాలని, ఉద్యమంలో ఎన్నో వర్గాలు పాల్గొన్నప్పటికీ ఒక కుటుంబమే పాల్గొన్నట్లు వక్రీకరించారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. మాజీ ఎంపీ దేవేందర్ గౌడ్ రచించిన 'విజయ తెలంగాణ' పుస్తకాన్ని హైదరాబాద్‌లోని జలవిహార్‌లో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ముఖ్యమంత్రి మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమంపై సమగ్రమైన పుస్తకాలు రావాలని ఆయన అన్నారు.తెలంగాణ ఉద్యమంలో దేవేందర్ గౌడ్ ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్నారని వ్యాఖ్యానించారు. ఆయన తన రాజకీయ జీవితాన్ని పణంగా పెట్టి ఉద్యమంలో పాల్గొన్నారని తెలిపారు. గోదావరి జలాలు తెలంగాణలో పారించేందుకు ఆయన ఉద్యమించారని గుర్తు చేశారు. ఉద్యమం సమయంలో ప్రజలంతా 'టీజీ' అని రాసుకున్నారని, అందుకే 'టీఎస్'గా ఉన్న పేరును 'టీజీ'కి మార్చామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

## సీఎంకు విద్యారంగంపై అవగాహన లేదు



- ప్రతిభ పాఠశాలలను రద్దు చేసే కుట్ర జరుగుతోందని మండిపాటు
- నేషనల్ గేమ్స్ లో బంగారు పతకం సాధించిన నందినికి రూ. కోటి నజరానా ప్రకటించాలని డిమాండ్
- బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

హైదరాబాద్, ఫిబ్రవరి14 అన్ని రంగాలను నాశనం చేసినట్టే విద్యారంగాన్ని కూడా కాంగ్రెస్ ప్రభుత్వం నాశనం చేస్తోందని బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మండిపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డికి విద్యారంగంపై కనీస అవగాహన కూడా లేదని విమర్శించారు. కేసీఆర్ హయాంలో గురుకులాల్లో ప్రవేశం కోసం ఒక్క సీటుకు ముగ్గురు అభ్యర్థులు పోటీ పడేవారని...రేవంత్ హయాంలో పరిస్థితి తలకిందులయిందని అన్నారు. గురుకులాల్లో ఐదో తరగతి ప్రవేశ పరీక్షకు 40 వేల సీట్లకు 80 వేల మంది కూడా దరఖాస్తు చేసుకోలేదని చెప్పారు.

## అర్చకుడు రంగరాజన్‌ను కలిసిన మంద కృష్ణ మాదిగ

- దాడికి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్న మంద కృష్ణ
- దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్
- ఉదయం రంగరాజన్‌ను కలిసిన బీజేపీ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి



హైదరాబాద్, ఫిబ్రవరి14 చిలుకూరు బాలాజీ ఆలయ ప్రధాన అర్చకుడు రంగరాజన్‌ను ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ పరామర్శించారు. 'రామరాజ్యం' వ్యవస్థాపకుడు వీరరాఘవరెడ్డి కొద్ది రోజుల క్రితం రంగరాజన్ పై దాడి చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆయనను పలువురు ప్రముఖులు పరామర్శిస్తున్నారు.నేడు మంద కృష్ణ మాదిగ... రంగరాజన్‌ను కలిసిన సందర్భంగా దాడికి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. అర్చకుడిపై దాడి దారుణమని ఆయన అన్నారు. దాడికి పాల్పడిన నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## సహకార సంఘాల కాలపరిమితిని పెంచిన ప్రభుత్వం

- 904 సహకార సంఘాల కాలపరిమితి పెంపు
- తొమ్మిది డీసీసీబీ చైర్మన్ల పదవీ కాలం పొడిగిస్తూ ఉత్తర్వులు



హైదరాబాద్, ఫిబ్రవరి14 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని సహకార సంఘాల కాలపరిమితిని పెంచుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. రాష్ట్రవ్యాప్తంగా 904 సహకార సంఘాల కాలపరిమితిని పెంచింది. తొమ్మిది డీసీసీబీ చైర్మన్ల పదవీ కాలాన్ని మరో ఆరు నెలలు పాటు పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.పాలకవర్గ పదవీ కాలానికి ఆరు నెలల ముందే ఎన్నికల ప్రక్రియ ప్రారంభమవుతుంది. రేపటికి గడువు ముగుస్తున్నప్పటికీ తెలంగాణ సహకార సంఘాల రిజిస్ట్రార్ నుండి ఎలాంటి ప్రకటన రాలేదు. ఈ క్రమంలో గడువును పొడిగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్ నుండి దారి మళ్లించే ప్రయత్నం



హైదరాబాద్, ఫిబ్రవరి14 ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కులంపై వ్యాఖ్యలు చేసిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ తీవ్రంగా స్పందించారు. రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల నుండి ప్రజల దృష్టిని మరల్చే ప్రయత్నం చేస్తున్నారని, అందుకే ప్రధాన మంత్రి కులం గురించి రేవంత్ రెడ్డి చర్చిస్తున్నారని ఆయన విమర్శించారు.

- అందుకే మోదీ కులంపై చర్చను కోరుతున్నారన్న బండి సంజయ్
- గుజరాత్‌లో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడే మోదీ ఓబీసీ జాబితాలో ఉన్నారని స్పష్టీకరణ
- రాహుల్ గాంధీ తాత పేరు ఫిరోజ్ గాంధీ అని మీకు తెలుసా అని ఎద్దేవా

ఈ మేరకు ఆయన 'ఎక్స్' వేదికగా ట్వీట్ చేశారు. రేవంత్ రెడ్డి చేసిన పరిశోధన పూర్తిగా విఫలమైందని ఎద్దేవా చేశారు. 1994లో గుజరాత్‌లో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడే నరేంద్ర మోదీ ఓబీసీ జాబితాలో చేరారని, ఈ విషయాన్ని రేవంత్ రెడ్డి విస్మరించారని వ్యాఖ్యానించారు. అంతేకాకుండా, అసలు రాహుల్ గాంధీ కులం ఏమిటో చెప్పాలని ఆయన ప్రశ్నించారు. రాహుల్ గాంధీ ఏ మతానికి చెందిన వారో కూడా చెప్పాలని నిలదీశారు. రాహుల్ గాంధీ తాత పేరు ఫిరోజ్ జహంగీర్ గాంధీ అని మీకు తెలుసా? అని అడిగారు. హిందూ మతంలో తండ్రి కులం సంక్రమిస్తుందని ఆయన అన్నారు.

# టిడిపి చౌటుప్పల్ మండల ప్రధాన కార్యదర్శి వర్గాల వెంకటేశం గౌడ్ జన్మదిన వేడుకలు



చౌటుప్పల్,ఫిబ్రవరి 14(నిజం చెపుతాం): యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం చౌటుప్పల్ మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి వర్కాల వెంకటేశం గౌడ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ మునుగోడు నియోజకవర్గం ఇన్చార్జి మరియు మండల పార్టీ అధ్యక్షులు బడుగు లక్ష్మయ్య,మున్సిపల్ అధ్యక్షుడు సుంకరి జంగయ్య గౌడ్,టీడీపీ నాయకులు నల్ల పర్వతాలు యాదవ్,గుమ్మడి అంజిరెడ్డి,పోలోజు గోవిందా చారి,యాట వెంకటేశం,తడక కోటేశ్వర్,సిలివేరు రాజు, చిన్నం కృష్ణ,బొదుల గణేష్,తూర్పింటి శ్రీను తదితర తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డును పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం అందజేత



చౌటుప్పల్,ఫిబ్రవరి 14(నిజం చెపుతాం): చౌటుప్పల్ మున్సిపాలిటీలో 11వ వార్డులో సీసీ రోడ్డు పనులు పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్ కోమటిరెడ్డి నరసింహారెడ్డికి శ్రీ శివ భక్త మార్కండేయ స్వామి దేవస్థానం కమిటీ అధ్యక్షులు గోశిక నరసింహ వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని 11వ వార్డు లోని మార్కండేయ దేవస్థానము తూర్పు వైపు రోడ్డు సగభాగం సిసి రోడ్డు వేసి,దేవస్థానం ముందు భాగంలో మాత్రమే సిసి రోడ్డు వేయలేదు. ఈనెల 4వ తేదీన దేవస్థానం కమిటీ ఆధ్వర్యంలో శ్రీ భావన ఋషి-భద్రవతి కళ్యాణ మహోత్సవ కార్యక్రమం జరపడం వలన భక్తులు తీవ్ర అసౌకర్యాలకు గురయ్యారని వాపోయారు.కావున దేవస్థానం ముందు భాగంలో సిసి రోడ్డు పనులు తక్షణమే పూర్తి చేయాలని ఆయన మున్సిపల్ కమిషనర్ కు విజ్ఞప్తి చేశారు.

# టాలెంట్ టెస్ట్ బ్రోకర్ ను ఆవిష్కరించిన కలెక్టర్ హనుమంతు రావు



ఆలేరు ఫిబ్రవరి 14 (నిజం చెపుతాం) జనని స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో విజన్ వివేకానంద కోచింగ్ సెంటర్ సౌజన్యంతో యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక వీ.ఆర్ జూనియర్ కళాశాల కేంద్రంగా ఫిబ్రవరి 22వ తేదీన 10వ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థుల టాలెంట్ ని వెలికి తీసేలా నిర్వహిస్తున్న టాలెంట్ టెస్ట్ – 2025 పరీక్ష బ్రోచర్ ను శుక్రవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు ఆవిష్కరించడం జరిగింది. ఈ బ్రోచర్ ఆవిష్కరణ కార్యక్రమంలో టాలెంట్ టెస్ట్ కన్వీనర్ కే.కమలాకర్,జే.ఎస్.ఎస్ సంస్థ చైర్మన్ మైదం భాస్కర్,ప్రసిడెంట్ పేరపు ఆనంద్,ప్రధాన కార్యదర్శి మద్దూరి శ్రీకాంత్ మరియు సంస్థ సభ్యులు జూకంటి సంపత్,చంద్రశేఖర్ పాల్గొన్నారు. ఈ టాలెంట్ లిస్టులో పాల్గొని విజేతలుగా పొందిన వారికి ప్రైజ్ మనీ అందిస్తామని ఆ సంస్థ సభ్యులు తెలియజేశారు.

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ..



**- చిన్న కొండూరు ప్రాథమిక పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం**

చౌటుప్పల్,ఫిబ్రవరి 14(నిజం చెపుతాం): చౌటుప్పల్ మండలం పరిధిలోని చిన్న కొండూరు గ్రామంలో గల ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం బాల బాలికలు ఉపాధ్యాయుల మరియు అధికారుల పాత్రలు పోషించారు. కలెక్టర్ గా జీ.వరలక్ష్మి,డీఈవోగా వరుణ్ కుమార్,విద్యాశాఖ మంత్రిగా మనోజ్ కుమార్,ఎంఆర్వో గా చైత్ర,ఎంఈఓ గా దత్తాత్రేయలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు కే.శిరీష,సహా ఉపాధ్యాయులు ఏ.క్రాంతి,కే.విజయలక్ష్మి,ఎం.భాస్కర్ లు పాల్గొని విద్యార్థినీ విద్యార్థుల స్వపరిపాలన దినోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# టికెట్ల కోసం మంతనాలు చేయవద్దు కష్టపడ్డ వారికే టిక్కెట్లు దక్కుతాయి

**- ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం**
**- ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య**





ఆలేరు ఫిబ్రవరి 14 (నిజం చెపుతాం)యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక వై.ఎస్.ఎన్ గార్డెన్ లో మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణుల తో ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజాపాలనలో ప్రవేశపెట్టిన అభివృద్ధి,సంక్షేమ పతాకాలు నేరుగా ప్రజలకు అందేటట్లు ప్రతి కార్యకర్త పని చేయాలని కోరారు. స్థానిక సంస్థల టికెట్ల కోసం ఎమ్మెల్యేలు,మంత్రుల ఇండ్ల చుట్టూ తిరుగుతూ పైరవీలు చేయడం మాని,క్షేత్రస్థా యిలో పార్టీ బలో పేతం కోసం పనిచేయాలని సూచించారు. పైరవీలు చేస్తే టికెట్లు రావన్నారు. క్యాడర్ లో చిన్న చిన్న మనస్పర్ధలను పక్కన పెట్టి ఐక్యంగా పనిచేయాలని దిశానిర్దేశం చేశారు. మండల స్థాయి నుండి బూత్ లెవల్ వరకు ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పని చేయాలన్నారు. ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను విడుతాల వారిగా లబ్ధిదారులకు అందజేస్తోందని,రైతు భరోసా,రైతు భీమా,ఆత్మీయ భరోసా,రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇళ్లు, గృహజ్యోతి,రైతు రుణమాఫీ,ఉచిత విద్యుత్,500 కే గ్యాస్,మహిళలకు ఉచిత బస్ సౌకర్యం తో పాటు ఇతర పథకాలు ప్రజలకు ఇస్తున్నామని కావున గ్రామాల్లో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నియమించిన అభ్యర్థుల ను అత్యధిక మెజార్టీ తో గెలిపించి అత్యధిక స్థానాలు గెలిపించుకోవాళ్ళన్నారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని విస్తృతంగా ప్రజలోకి తీసుకొని పోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు అందరూ ఐకమత్యంగా ఉండాలన్నారు.

# ఆరు గ్యారెంటీలను అమలు చేయాలి..

**-ఫిబ్రవరి 20 న ఛలో హైదరాబాద్ ధర్నాను జయప్రదం చేయండి**
**-ఏ ఐ కే ఎం ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బేజాడి కుమార్**



యాదగిరిగుట్ట,ఫిబ్రవరి14(నిజంచెపుతాం)కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 20 న హైదరాబాద్ సుందరయ్య పార్క్ నుంచి ప్రజా ప్రదర్శన,ఇందిరాపార్క్ వద్ద మహా ధర్నాను నిర్వహిస్తున్నామని ప్రజలు,రైతులు, కూలీలు, కార్మికులు,అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఏ ఐ కే ఎం ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బేజాడి కుమార్,సహదేవ్ లు కోరారు. శుక్రవారం యాదగిరిగుట్ట మండల కేంద్రంలో ధర్నాను విజయవంతం చేయాలని కోరుతూ స్థానిక బాబు జగ్జీవన్ రామ్,డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహాల వద్ద వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏ ఐ కే ఎం ఎస్ రాష్ట్ర అధ్యక్షులు మామిడాల బిక్ష పతి,సీపీఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆర్.జనార్ధన్,ఏ ఐ కే ఎం ఎస్ జిల్లా గౌరవాధ్యక్షులు మామిడాల సోమయ్య,జిల్లా అధ్యక్షులు కల్లెపు అడివయ్య,జిల్లా ఉపాధ్యక్షులు చిర బోయిన రాజయ్య,ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు పద్మ సుదర్శన్, ప్రధాన కార్యదర్శి గడ్డం నాగరాజు,అరుణోదయ సాంస్కృతిక సమైక్య జిల్లా నాయకులు ఇక్కిరి శ్రీను, మాజీ సర్పంచ్ కట్ట నరసింహారెడ్డి, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు న్యూ స్టార్ యూత్ మెటీరియల్ పంపిణి



సంస్థాన్ నారాయణపురం,ఫిబ్రవరి14,(నిజం చెపుతాం): యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 2002-03 10వ తరగతి పూర్వ విద్యార్థులు న్యూ స్టార్ యూత్ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు దంటిక కుమార్ సహకారంతో విద్యార్థులకు న్యూ స్టార్ యూత్ సభ్యులు మెటీరియల్స్ అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత స్థాయిలో ఎదగాలని అన్నారు,ప్రతి విద్యార్థి పదవ తరగతిలో మంచి ఉత్తీర్ణత పొందాలని సూచించారు,విద్యార్థులు సెల్ ఫోన్ లకు దూరంగా ఉండి చదువుపై దృష్టి సారించాలని కోరారు,చదువుకునే స్థాయిలోనే విజయం సాధించాలి తిరిగిపోయిన జీవితంలో అపజయాన్ని చూడవలసి వస్తుందని విద్యార్థులకు సూచనలు ఇచ్చారు,అనంతరం విద్యార్థులకు ప్రతినిత్యం అందుబాటులో ఉంటూ చదువుల కోసం అన్ని విధాలుగా సహకరిస్తున్నందుకు ప్రధానోపాధ్యాయులు రమాదేవి కి న్యూ స్టార్ యూత్ ఆధ్వర్యంలో సన్మానం చేయడం జరిగింది,ఈ కార్యక్రమంలో న్యూ స్టార్ యూత్ అధ్యక్షులు బొమ్మని రఘు,యూత్ సభ్యులు సికిలమెట్ల ప్రభాకర్,ఎండి అన్సారుద్దీన్,అందె నరేష్ యాదవ్,ఏలే సతీష్,బండి శీను,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# రజక వృత్తిదారులను ప్రభుత్వం ఆదుకోవాలి...

**- రాష్ట్ర ప్రధానకార్యదర్శి పైళ్ళ ఆశయ్య డిమాండ్**



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 14(నిజం చెపుతాం)భువనగిరి తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ సమావేశం అవనగంటి స్వామి అధ్యక్షతన దుంపల మల్లారెడ్డి ట్రస్టు భవనంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి పైళ్ల ఆశయ్య మాట్లాడుతూ...ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల ముందు ఇచ్చినటువంటి హామీలన్నిటిని నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఉపాధి కల్పన వృత్తి ఆధునీకరణకు నిధులు కేటాయిస్తామని పది జిల్లాకు 10 కోట్లతోటి మోడ్రన్ ధోబి ఘాట్లు నిర్మిస్తామని,వృత్తిదారులందరికీ రూ.10 లక్షల తోటి రుణాలు అందిస్తామని పెన్షన్, రక్షణ చట్టం,రజక ఫెడరేషన్కు పాలకవర్గం తదితర హామీలన్నిటిని వెంటనే నెరవేర్చి వృత్తిదారులని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ కన్వీనర్ బోలగాని జయరాములు మాట్లాడుతూ.. వివిధ వృత్తులకు ప్రభుత్వ హామీలను అమలు పరచాలని స్థానిక సంస్థల బీసీ రిజర్వేషన్లు 42 శాతాన్ని వెంటనే అమలు చేసి,ఏబిసిడి వర్గీకరణ చేసి అందరికీ అందించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రజక వృత్తిదారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డేబోయినా వెంకటేష్, జిల్లా ఉపాధ్యక్షులు ఆవనుగంటి స్వామి, రాష్ట్ర కమిటీ సభ్యులు వడ్డేమాన్ బాలరాజ్, జిల్లా కమిటీ సభ్యులు రాచకొండ శ్రీనివాస్, ఎలిమినేటి నగేష్ ,వడ్లకొండ రమేష్, నమిలే కరుణాకర్, పొన్న ఉప్పలయ్య,బొడిగె నరసింహ,ఐతరాజు రాములు,పొడాల బిక్షపతి భువనగిరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు ప్రమాణ స్వీకారం లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

**- మునుగోడు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి బచ్చనగోని కిరణ్ కుమార్ యాదవ్**



సంస్థాన్ నారాయణపురం,ఫిబ్రవరి14,(నిజం చెపుతాం):తెలంగాణ యూత్ కాంగ్రెస్ నూతన రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని గాంధీ భవన్లో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమాలో నల్లగొండ జిల్లా అధ్యక్షులు మేకల ప్రమోద్ రెడ్డి అధ్యక్షతన యూత్ కాంగ్రెస్ నాయకులు మునుగోడు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి బచ్చనగోని కిరణ్ యాదవ్ శుభాకాంక్షలు తెలిపారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి నల్గొండ జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు ప్రతినిత్యం ప్రజల కోసం పోరాడుతూ యువత ముందుండలన్నారు,ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు తోర్పునూరు శ్రీకాంత్ గౌడ్,ప్రధాన కార్యదర్శి జాల మణికంఠ,దిలీప్,సైదులు,మునుగోడు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రామకృష్ణ యాదవ్,మందుల సైదులు,యువజన కాంగ్రెస్ కార్యకర్తలు,తదితరులు,పాల్గొన్నారు.

# చొల్లేడు లో ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి ఎద్దు మృతి



మునుగోడు ఫిబ్రవరి 14 (నిజం న్యూస్): మునుగోడు మండలం చొల్లేడు గ్రామానికి చెందిన రైతు వంగూరి అంజయ్య యాదవ్ వ్యవసాయ ఎద్దు ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి కాడి ఎద్దు అక్కడికి అక్కడే మృతి చెందడం జరిగింది. సుమారు లక్ష రూపాయల నష్టం జరిగింది, కరెంటు ట్రాన్స్ఫారం దిమ్మ చిన్నగా ఉండడంతో దాని వైర్లు కిందికి ఉండటంతో ఈ ప్రమాదానికి గురైంది ఇలా ఉండడానికి కరెంటు డిపార్ట్మెంట్ దీనికి కారణం ఇలాంటివి ఎన్నో ఉన్నా దాన్ని పట్టించుకునే నాథుడే లేడు అని ఆ రైతు దుఃఖానికి గురైనాడు...

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత



వలిగొండ ఫిబ్రవరి 14 (నిజం చెపుతాం) మండల పరిధిలోని వెల్వర్తి గ్రామంలో భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు ఉక్కుర్తి స్వామి ఆధ్వర్యంలో శుక్రవారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు లబ్ధిదారులకు గట్టు గణేష్ 14,000 రూపాయల చెక్కు, గుండు సుజాత 60,000 రూపాయల చెక్కు, చిన్నం సత్యనారాయణ 1,01,000 రూపాయల చెక్కులను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉక్కుర్తి చంద్రయ్య, కల్యూరి చంద్రయ్య, బూడిద బిక్షం, బైరు సైదులు, పిట్టల గణేష్, బూడిద జాంగిర్, పోలేపాక ప్రభాకర్, శౌరి ,దుడ్డు రమేష్, చెవ్వ వెంకటేశం, ఎడవల్లి నరసింహ్మ, చెవ్వ రాజు కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో వరంగల్ జిల్లాస్థాయి యువజన క్రీడోత్సవాలు

హన్మకొండ టౌన్ రిపోర్టర్ ఫిబ్రవరి 14(నిజం న్యూస్) ఈనెల ఫిబ్రవరి 17మరియు 18 తేదీలలో హన్మకొండ జిల్లా ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల క్రీడా మైదానంలో హన్మకొండ జిల్లా స్థాయి యువజన క్రీడోత్సవాలను నిర్వహిస్తున్నట్లు నెహ్రూ యువ కేంద్ర వరంగల్ జిల్లా అధికారి చింతల అన్వేష్ తెలియజేశారు. హనుమకొండ జిల్లాలో తాలుక స్థాయిలో నెహ్రూ యువ కేంద్ర నిర్వహించిన క్రీడా పోటీలలో గెలుపొందిన క్రీడాకారులు ఈ క్రీడల్లో పాల్గొనడానికి అర్హులని తెలియజేశారు. నిర్వహించే క్రీడలు యువకులకు వాలీబాల్ రన్నింగ్ షెటిల్ సింగిల్స్ పోటీలను నిర్వహించడం జరుగుతుంది యువతులకు కబడ్డీ , షటిల్ సింగిల్స్, రన్నింగ్ పోటీలను నిర్వహించడం జరుగుతుంది ఈ యొక్క ఆటలు ఆడే క్రీడాకారుల వయస్సు 15 నుండి 29 వయసు గల యువతి యువకులు అర్హతగా గలవారని తెలియజేశారు మరియు గెలుపొందిన విన్నర్స్ కి సర్టిఫికెట్ , మెడల్ మరియు మెమొంటోను ఇవ్వడం జరుగుతుంది అదేవిధంగా జిల్లా స్థాయిలో గెలిచిన విజేతలను రాష్ట్రస్థాయిలో పాల్గొనే అవకాశం కల్పించబడుతుంది అని వారు తెలపడం జరిగింది. క్రీడలు గురించి ఇంకా ఏమైనా తేలుసుకోవాలి అనుకునేవారు 9390831502 గల నెంబర్ ను సంప్రదించగలరు.

# విద్యార్థినీ విద్యార్థులకు సబ్జెక్టుల వారీగా ప్రత్యేక తరగతులు నిర్వహించాలి

**- ఉపాధ్యాయులు విద్యార్థినీ, విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేందుకు కృషి చేయాలి.**
**జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో.**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 14,( ని జ ం న్యూస్ )మహబూబాబాద్ జిల్లాలోనిచిన్నగూడూర్ మండల కేంద్రంలో జిల్లా ప్రజా పరిషత్ హై స్కూల్ , మండల ప్రాథమి పాఠశాల, నిర్మాణంలో ఉన్న రెండు పడకల గదుల పనులను .జిల్లా అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్, సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు,ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి విద్యార్థిని, విద్యార్థులకు సబ్జెక్టులవారిగా ప్రత్యేక తరగతులు నిర్వహించి ఉత్తమ ఫలితాలు సాధించేందుకు కృషి చేయాలని సూచించారు, మన ఊరు మనబడి,కార్యక్రమంలో భాగంగా పాఠశాలలోని అసంపూర్తిగా ఉన్న పనులను వెంటనే సిద్ధం చేయాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు, పాఠశాలలోని ఉపాధ్యాయినీఉపాధ్యాయులు విద్యార్థుల హాజరు పట్టికలను రికార్డులను పరిశీలించారు, పాఠశాల ఆవరణంలో ప్రతినిత్యం పరిశుభ్రంగా ఉంచుకోవాలని షెడ్యూల్ ప్రకారం సానిటేషన్ నిర్వహించాలన్నారు,నిర్మాణంలో ఉన్న రెండు పడకల గదులను పరిశీలించి తీసుకోవాల్సిన చర్యల గురించి సంబంధిత అధికారులకు సూచనలు జారీ చేశారు,ఈ కార్యక్రమంలో ఆయన వెంట స్థానిక తహసిల్దార్ షేక్ మహబూబ్ అలీ, మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి రామారావు, మండల పంచాయతీ విస్తరణ అధికారి రజిని, అసిస్టెంట్ ఇంజనీర్ రాజ్ కుమార్ తదితరులు ఉన్నారు.

# ఫోక్సో చట్టంపై అవగాహనా కార్యక్రమం



బయ్యారం:ఫిబ్రవరి. 14.(నిజం చెపుతాం )బయ్యారం మండల కేంద్రంలో ఏపిఎం నరసింహారావు ఆధ్వర్యంలో షేర్ ఎన్జీవో జేఆర్సి వారు మీటింగ్ నిర్వహించారు.ఈ మీటింగ్ కు ఏపిఎం నరసింహారావు అధ్యక్షతన వహించగా కౌన్సిలర్ శ్రీలత మాట్లాడుతూ ముఖ్యంగా ఆడ పిల్లల విషయంలో జాగ్రత్తగా ఉండాలని బాల్య వివాహాలు చేయడం వలన ఎదురయ్యే సమస్యల గురించి మానవ అక్రమ రవాణా గురించి బాల కార్మికుల వ్యవస్థ, ఫోక్సో చట్టం గురించి టోల్ ఫ్రీ నెంబర్స్ 1098 ,100 గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ మొబిలైజర్ ఉమామహేశ్వరి, సిసి లు వివోఏ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కులాంతర, మతాంతర ప్రేమ వివాహాలను ప్రోత్సహించాలి

**- కులాంతర మతాంతర ప్రేమ వివాహాలు చేసుకోవడానికి ముందుకొస్తున్న యువతను అభినందించి అండగా నిలబడాలి.**
**గుగులత్ కిషన్ నాయక్, గిరిజన సామాజిక చైతన్య వ్యవస్థాపక అధ్యక్షుడు.**
**సాదుల శ్రీనివాస్. కె.వి.పి.ఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు.**




మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 14, (నిజం న్యూస్).కుల, మతాంతర వివాహితుల ఆత్మీయ అభినందన సభ మహబూబాబాద్ జిల్లా కేంద్రం పెరుమాండ్ల జగన్నాథం భవన్ లో కేవీపిఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుడ్డేల రామ్మూర్తి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా గిరిజన సామాజిక చైతన్య వ్యవస్థాపక అధ్యక్షులు గూగులోత్ కిషన్ నాయక్ అలాగే కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు సాదుల శ్రీనివాస్ పాల్గొని ఈ అభినందన సభను ఉద్దేశించి మాట్లాడుతూ కుల మతాంతర వివాహాలు ప్రోత్సహించాలని, ప్రపంచంలో ఎక్కడా లేని కుల వ్యవస్థ కేవలం భారతదేశం లోనే ఉన్నది అని ఈ కుల వ్యవస్థ క్యాన్సర్ జబ్బు కంటే ఎయిడ్స్ జబ్బు కంటే ప్రమాదకరంగా మారిందని కులాంతర వివాహాలు మతాంతర వివాహాలు చట్ట విరుద్ధమైనవి కావు. చట్టబద్ధమైనవే రాజ్యాంగబద్ధమైనది కుల మతాంతర వివాహాలను ప్రోత్సహించాలని భారత రాజ్యాంగమే పేర్కొన్నది. కుల నిర్మూలనకు కులాంతర వివాహాలు బాటలు వేస్తాయి. అని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్పష్టంగా పేర్కొన్నారు. భారతదేశంలో కుల నిర్మూలన జరగాలని మతం కంటే మానవత్వం గొప్పదై ఉండాలి. కుల దురహంకార హత్యల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న పాలకులను నిలదీయాలి. కులతత్వం రెచ్చగొట్టేందుకు ప్రయత్నిస్తున్న ఉన్మాద గుంపులను ప్రతిఘటించాలి. మనుషులంతా ఒక్కటేనని భావనలకు దోహదపడే కులాంతర మతాంతర ప్రేమ వివాహాలను ప్రోత్సహించాలి. ప్రత్యేక చట్టం చేయాలి. ఇలాంటి కేసుల విచారణ కోసం ఇలాంటి కేసుల విచారణ కోసం ఫాస్ట్ ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేసి నిందితులకు వెంటనే శిక్షపడేలా చేసినప్పుడే కొంతైనా మార్పు వచ్చే అవకాశం ఉంటుందని అన్నారు.ఇలాంటి చర్యలు అరికట్టడానికి కులాంతర వివాహితుల రక్షణ చట్టం చేయాలి అని అన్నారు. ఈ కార్యక్రమం తదనంతరం కుల మతాంతర వివాహితుల సంక్షేమ సంఘం తరపున కె వి ఎస్ ఎస్ ఆధ్వర్యంలో కుల మతాంతర వివాహాలు చేసుకున్న జంటలకు సన్మాన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మందుల మహేందర్, చీపిరి యాకయ్య, యాకోబు, శేషం ప్రశాంత్, నాగెల్లి సురేష్, సోమవారపు ఎల్లయ్య, పులిపాక నాగరాజు, చేపూరి గణేష్, మచ్చ వెంకటేశ్వర్లు, లివివాహ జంటలు: ముత్యం బాలకృష్ణ – అశ్విని, తేజావత్ రాజేందర్– రాధిక, కొత్తపెల్లి శ్రావణ్ కుమార్ – మనీషా, కాగితపు అశోక్– అనూష ,వంశీ– సన తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్, సైబర్ నేరాలు గురించి అవగాహన సదస్సు

**-నేరుడ మోడల్ స్కూల్ విద్యార్థి ని విద్యార్థులకు షీ టీం భరోసా,**
**- మహబూబాబాద్ ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఆదేశానూసరంగా,**






మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 14, (నిజం న్యూస్) నేరడ మోడల్ స్కూల్ విద్యార్థిని, విద్యార్థులకు షీ టీం భరోసా యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ సైబర్ నేరాల గురించి అవగాహన సదస్సును శుక్రవారం షీ టీం ఎస్సై సునంద అవగాహన కల్పించారు.కురవి పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం రోజున షీ టీం అవగాహన కార్యక్రమం నందు షీ టీం ఎస్సై సునంద, షీ టీం గురించి వివరిస్తూ– విద్యార్థిని, విద్యార్థులకు మహిళల రక్షణ చట్టాలపై షీ టీం విధుల గురించి, ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, పోక్సో, సైబర్ నేరాలపై షీ టీం ఎస్ఐ, సునంద విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అపరిచిత వ్యక్తుల నుండి ఫోన్ కాల్స్ వస్తే లిఫ్ట్ చేయవద్దని ముఖ్యంగా విద్యార్థిని, విద్యార్థులు సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని తెలిపారు. విద్యార్థులు చెడు అలవాట్లకు బానిసలు కాకుండా చదువుపై దృష్టి సారించి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచించారు.మహిళల విద్యార్థినుల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని అన్నారు.పిల్లలను చదివించడానికి తల్లిదండ్రులు పడుతున్న కష్టాన్ని విద్యార్థులు గుర్తించి చదువుపై శ్రద్ధ పెట్టాలని సూచించారు .దీనిలో భాగంగా మహిళలు ఆపద సమయంలో డయల్100,షీ టీమ్ నెంబరు:8712656935 సంప్రదించాలని ఆడవాళ్ళు ఒంటరిగా ప్రయాణిస్తున్నపుడు ఏదైనా సమస్య వచ్చినపుడు తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టినటువంటి టి బిసేఫ్ ఆప్, ( ట్రావెల్ షేఫ్) ను ప్రతి ఒక్క మహిళ ఉపయోగించుకోవాలని,ఏదైనా సమస్య వచ్చినప్పుడు మౌనంగా భరించ కుండా ముందుకు వచ్చి షీ టీమ్ ని సంప్రదించి ,వారి సమస్యలను పరిష్కరించుకొవాలని తెలపడం జరిగినది.ప్రత్యేకంగా చిన్న పిల్లలకు గుడ్ టచ్,బ్యాడ్ టచ్ మీద అవగాహన కల్పించాలని అవసరమైన ఆత్మ రక్షణ విద్యలను నేర్చుకోవాలి అని షీ టీం ను సంప్రదించడానికి క్యూఆర్ కోడ్ విధానాన్ని, ఫేస్బుక్ ,ట్విట్టర్, ఇంస్టాగ్రామ్ ఉపయోగించుకోవాలని,అలాగే సోషల్ మీడియా లో కూడా షీ టీం ను సంప్రదించవచ్చని తెలియచేయడం జరిగినది. ఇంకా ఉమెన్ సేఫ్టీ అండ్ సెక్యూరిటీ క్యూఆర్ కోడ్ పిటిషన్, సైబర్ నేరాల అండ్ సైబర్ సెక్యూరిటీ సేవలు,1930, ఫోక్సో చట్టాల గురించి బాల్య గురించి 500మంది విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది.ఈ అవగాహన కార్యక్రమంలో భాగంగా అమ్మాయిలు వివిధ గ్రామాల నుండి వస్తుంటారు. ఎవరిని గుడ్డిగా నమ్మొద్దని తమ వ్యక్తిగత విషయాలను వ్యక్తిగత ఫోటోలని సోషల్ మీడియాలో గాని, ఇతరులకు గాని షేర్ చేయొద్దని.. అట్టి ఫోటోలను అడ్డుపెట్టుకొని బ్లాక్ మెయిల్ చేసే అవకాశం ఉంటుంది, కావున తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ఒకవేళ ఎవరైనా అలా బ్లాక్మెయిల్ చేసినట్లయితే పరువు పోతుందని భయపడకుండా షీ టీమ్ ని సంప్రదించాలని... షీ టీం కి కంప్లైంట్ చేసినట్లయితే కంప్లైంట్ యొక్క వివరాలు గొప్యం గా ఉంచబడతాయని, బాధితురాలు షీ టీమ్ ఆఫీస్ కి రాలేని పక్షంలో షీ టీం సభ్యులే వారి దగ్గరికి వెళ్తారని కావున ఎలాంటి భయం లేకుండా కంప్లైంట్ చేయాలని, షీ టీమ్ వాట్స్ అప్ నంబర్స్ 8712656935 కి తెలియచేసిన చో తగిన చర్య తీసుకుంటామని చెప్పడం జరిగింది. ఈ అవగాహన కార్యక్రమం నందు మోడల్ స్కూల్ నేరెడ ప్రిన్సిపల్ వై శ్రీకాంత్ సార్ వారి యొక్క అధ్యాపక సిబ్బంది,షీ టీం సిబ్బంది అరుణ, రమేష్,భరోసా యూనిట్ రేణుక, బేబీ యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ నుండి సుప్రజ తదితరులు పాల్గొనడం జరిగింది.

# గురుకుల పరీక్షల పుస్తకాల ఉచిత పంపిణి...






బయ్యారం :ఫిబ్రవరి.14.(నిజం చెపుతాం )ఎన్.ఎఫ్.హెచ్.సి. ఫౌండేషన్ మిషన్ విద్య విజ్ఞాన్ సేవ,ద్వారా బయ్యారం మండల ప్రభుత్వ పాఠశాలలకు గురుకుల పరీక్షల పుస్తకాలు ఉచిత పంపిణి, బయ్యారం మండలం గంధంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చేయడం జరిగింది.జీకెపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నేషన్స్ ఫస్ట్ హ్యూమన్ చైన్ (ఎన్.ఎఫ్.హెచ్.సి.) ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ వారి మిషన్ విద్య విజ్ఞాన్ సేవలో భాగంగా – వ్యవస్థాపకుడు – సైంటిస్ట్ మోహన్ సూచన మేరకు బయ్యారం మండలంలో వున్న ప్రభుత్వ పాఠశాలల గురుకులం పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న విద్యార్థులకు స్టడీ మెటీరియల్, చదువులో గెలుద్దాం రండి, పెన్స్ పంపిణీ చేయడం జరిగింది, అలాగే ఈ మధ్యకాలంలో తమ స్కూల్ లైబ్రరి కి వివిధ విభాగలా పుస్తకాలు పంపిణి చేసారని రవిందర్ నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగ బయ్యారం ఎమ్.ఈ.ఓ. పి దేవేంద్ర చారి, కాంప్లెక్స్ హెడ్ మాష్టర్ పి వెంకటేశ్వర్లు వారి చేతుల మీదగా విద్యార్థులకు మరియు ఉపాధ్యాయులకు పాఠశాల లైబ్రరీ కి స్టడీ మెటీరియల్ పంపిణీ చేయడం జరిగింది. ముఖ్య అతిథి దేవేంద్ర చారి, ఫౌండేషన్ విద్యార్థుల మేలు కోసం చేసే ప్రయత్నాలను కొనియాడారు. ఎన్ఎఫ్హెచ్సి ఫౌండేషన్ 2010 వ సంవత్సరం నుండి పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య మరియు అవకాశాలను అందిస్తూ, వారి కలలను నెరవేర్చడంలో నిబద్ధతతో మరియు జై విజ్ఞాన్ – జై భారత్ నినాదంతో ముందుకుసాగుతోంది. ఈ కార్యక్రమంలో టిజిటిటిఎఫ్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ రవీందర్ నాయక్, బిచ్చా, కిషన్ రాంజీ, బావు సింగ్, వెంకన్న మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# వేసవిలో మొక్కలు ఎండిపోకుండా చూడాలి...

**-డీఆర్డీవో మధుసూదన్ రాజు.**

బయ్యారం:ఫిబ్రవరి.14.(నిజం చెపుతాం )ప్రస్తుత వేసవిలో నర్సరీల్లో పెంచుతున్న మొక్కలు ఎండిపోకుండా ఎప్పటికప్పుడు నీరందించాలని డీఆర్డీవో మధుసూదన్ రావు అన్నారు.బయ్యారంమండలంలోనిచర్లపల్లి,ఇర్సులాపురం, కోటగడ్డ,కొత్తపేట, సంతులల్ పోడు, గ్రామ పంచాయతీల్లోని నర్సరీలను శుక్రవారం పరిశీలించిన అయన పలు సూచనలు చేశారు.మొలకలు రాని బ్యాగ్‌లలో మళ్లీ గింజలు నాటాలన్నారు. ఎదుగుతున్న మొక్కలను కాపాడేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు.షెడ్ నెట్ వెయ్యాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో నరేష్,టిఏ శేఖర్, రమేష్,హాఫిజ్,మంజుల పంచాయతీ కార్యదర్శులు,తదితరులు పాల్గొన్నారు.



# 16న జరిగే సదస్సును జయప్రదం చేయాలి

తొర్రూరు ఫిబ్రవరి 14 (నిజం చెప్పుతా) ఈనెల 16న హైదరాబాద్ లో సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో ఓంకార్ భవన్ లో జరిగే సదస్సును జయప్రదం చేయాలని సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ సబ్ డివిజన్ కార్యదర్శి ఆలకుంట్ల సాయిలు, పార్టీ సీనియర్ నాయకుడు బండపల్లి వెంకటేశ్వర్లు లు పిలుపునిచ్చారు. శుక్రవారం డివిజన్ కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారెంటీలను ఖచ్చితంగా అమలు చేయాలని, రైతుబంధును పూర్తిగా ఇవ్వాలని, రేషన్ కార్డులు, ఇల్లు లేని వారికి ఇల్లు ఇవ్వాలని, భూమిలేని వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి రూ. 12 వేలు భృతి ఇవ్వాలని అన్నారు.రాష్ట్రంలో రేవంత్ రెడ్డి కాంగ్రెస్ సర్కార్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను మరచిందన్నారు. కేంద్రం పబ్లిక్ సెక్టర్ ను పూర్తిగా ప్రైవేటీకరణ చేస్తుందన్నారు. దేశంలోని వనరులన్నింటినీ బడా పారిశ్రామిక వేత్తలకు, పెట్టుబడిదారులకు బిజెపి ప్రభుత్వం దోచిపెడుతుందన్నారు. చత్తీస్గడ్ రాష్ట్రంలో గిరిజనులు తమ అమూల్యమైన అటవీ సంపదను విలువైన ఖనిజాల్ని ఆదానే అంబానీ రిలయన్స్ లాంటి వేదాంత లాంటి పారిశ్రామికవేత్తలకు కట్టబెడుతుంటే




ప్రతిఘటిస్తున్న గిరిజనుల రక్తాన్ని ఏరులై పారుస్తూ, నిత్యం గిరిజనులను చంపుతున్నారు.అడిగిన, ప్రశ్నిస్తున్న వారిని నిర్బంధాలకు గురిచేసి ఏళ్ల తరబడి జైల్ లో నిర్బంధిస్తూ, కొంతమందిని జైల్లోనే చనిపోయేటట్లు చేస్తున్నారని,3 నిరంకుశ వ్యవసాయ చట్టాల్ని తెచ్చి రైతుల మెడపై కత్తి పెట్టిందన్నారు.తక్షణమే గిరిజనుల ఊచపోతను నిరంకుశ వ్యవసాయ చట్టాలను తక్షణమే కేంద్ర ప్రభుత్వం ఎత్తివేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో రైతులు వెంకట్రాం నరసయ్య, రాజమ్మ ,కృష్ణమూర్తి, మొగిలి, వెంకటయ్య, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## శతాధిక వృద్ధురాలికి సత్కారం



తొర్రూరు ఫిబ్రవరి 14 (నిజం చెప్పుతాం) శతాధిక వృద్ధురాలిని స్థానికులు ఘనంగా సత్కరించారు. చిరంజీవి ఫ్యాన్స్ అసోసియేషన్ నాయకురాలు నడిగడ్డ శైలజ ఆధ్వర్యంలో పట్టణానికి చెందిన దుబ్బాక వెంకటమ్మ (103) ను శాలువాతో సత్కరించి పండ్లు అందించి గౌరవించారు. సుదీర్ఘ జీవన యానం చేసిన వృద్ధురాలి పాదాలను కడిగి దీవెనలు తీసుకున్నారు. దుబ్బాక వెంకటమ్మ ఇటీవల 102 సంవత్సరాలు పూర్తి చేసుకుని 103 సంవత్సరంలోకి అడుగు పెట్టింది. ఆమెకు ఇద్దరు కుమారులు, కుమార్తె సంతానం. ఈ సందర్భంగా శైలజ మాట్లాడుతూ....ప్రతి మనిషికి నూరేళ్ల ఆయుర్దాయం ఉంటుందని, క్రమశిక్షణ గల జీవన విధానంతో వెంకటమ్మ 103 పడిలోకి చేరిందన్నారు.నేటికీ సొంత పనులు చేసుకుంటూ ఆరోగ్యంగా ఉండటం స్ఫూర్తిదాయకమని తెలిపారు. మంచి ఆహారపు అలవాట్లు, శారీరక శ్రమతో ప్రతి ఒక్కరూ ఆయుర్దాయం పెంచుకోవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ కోఆప్షన్ సభ్యుడు జలకం శ్రీనివాస్, నాయకులు చిత్తలూరి శ్రీనివాస్, దారం ప్రసాద్, చిరంజీవి ఫ్యాన్స్ అసోసియేషన్ ప్రతినిధులు పల్లెర్ల రమేష్, కొండ్లే ఉమేష్, ఎనగందుల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# పుల్వామ అమర జవాన్ల త్యాగం మరువలేనిది

తొర్రూరు ఫిబ్రవరి 14 (నిజం చెప్పుతాం) పుల్వామ లో అమరులైన వీర యోధుల ను స్మరిస్తూ ఈరోజు తొర్రూరు పట్టణంలో బీజేపీ తొర్రూరు అర్బన్ అధ్యక్షుడు పైండ్ల రాజేష్ ఆధ్వర్యంలో స్థానిక అమరవీరుల స్థూపం వద్ద వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర నాయకులు గాదె రాంబాబు మాట్లాడుతూ 2019లో జమ్మూ నుంచి శ్రీనగర్ వెళుతున్న భారత సైనికులపై పుల్వామ వద్ద పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్ర మూకలు దొంగచాటుగా బాంబు దాడుల కు ఫాల్పడి 20మంది ని పొట్టన పెట్టుకున్నారని,పుల్వామ అమర జవాన్ల త్యాగం మరువలేనిది అని వారి ఆత్మ లకు శాంతి చేకూరేలా ప్రతీ భారతీయుడు ఈరోజు వారికి నివాళులు అర్పించాలని కోరారు.ప్రధాని నరేంద్ర మోడీ పుల్వామ దాడికి పాల్పడిన ఉగ్ర మూకలను సర్జికల్ స్ట్రైక్స్ చేసి అంతమొందించి ప్రతీకారం



తీర్చుకున్నాడు అని, దాయాదులు మరోసారి భారత్ వైపు కన్నెత్తి చూడకుండా చావుదెబ్బ తీసశాడని,భారత సైన్యానికి పూర్తి స్వేచ్ఛ ఇచ్చి వారిపై ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లు లేకుండా దేశ భద్రత కోసం రాజీ లేని నిర్ణయాలు తీసుకోవడం అని తెలిపారు.ధేశం కోసం తమ ప్రాణాలను తృణ ప్రాయంగా బలిదానం చేసిన అమర జవాన్ల కుటుంబాలకు ధేశం యావత్తూ అండగా ఉంటుందని ఆయన చెప్పారు.ఈ కార్యక్రమంలో బిజెపి పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్, జిల్లా కార్యదర్శి కొలుపుల శంకర్, జిల్లా కౌన్సిల్ మెంబర్ పల్లె కుమార్, తొర్రూరు రూరల్ మండలం అధ్యక్షుడు గట్టు రాంబాబు, జిల్లా, మండల నాయకులుఎనగందుల శ్రవణ్, అలిసెరి రవిబాబు, మంగళపల్లి యాకయ్య,గడల శేఖర్, గట్ల భరత్, జలగం రవి, దేవరకొండ విష్ణు, నూకల నవీన్, శీలం శ్రీనాథ్,గంధం రాజు, కుమ్మరికుంట్ల శివ, తాటి జగదీష్, నడిగడ్డ సందీప్, పప్పు శెట్టి సంతోష్,నర్కుటి ఛలపతి రాజ్,ధరావత్ తేజస్, రాజశేఖర్, సందీప్, శ్రీనివాస్, సుధాకర్, శ్రీకాంత్ ,మచ్చ ఉదయ్,కక్కెర్ల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ జర్నలిస్ట్ కుటుంబాన్ని పరామర్శించిన టీ.ఎస్.జే.యు నేతలు



జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) ఫిబ్రవరి 14: సీనియర్ జర్నలిస్ట్ తడక సుధాకర్ తండ్రి తడుక భూమయ్య మృతి చెందగా గురువారం చిట్యాల మండలం చల్లగరిగేలో ప్రథమ వర్ధంతి వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ నాయకులు పాల్గొని సుధాకర్ కుటుంబాన్ని పరామర్శించి ప్రగడ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టి ఎస్ జే యు రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పావుశెట్టి శ్రీనివాస్,భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు ఎడ్ల సంతోష్,జిల్లా నాయకులు గట్టు రవీందర్,బండారు రాజు,బోల్ల రాజేందర్,క్యాతం మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మీ త్యాగాలను మరువలేం.. వీర జవాన్లకు డఫోడిల్స్ పాఠశాలలో ఘన నివాళులు

**- దేశ రక్షణ కోసం ఏ త్యాగానికైనా వెనుకాడకుండా ముందుకు వెళ్లాలని అంటూ యువతకు పిలుపు..!**

**- వీర జవాన్లకు నా బిగ్ సెల్యూట్ అంటున్న పాఠశాల కరస్పాండెంట్ చింతల నరెందర్**

నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి ఫిబ్రవరి 14(నిజం న్యూస్ )పుల్వామా దాడిలో వీర మరణం పొందిన అమర జవాన్లత్యాగాలను మరువలేం అంటు డఫోడిల్స్ (సి.బి.ఎస్.ఈ ) పాఠశాల కరస్పాండెంట్ చింతల నరెందర్ అన్నారు.శుక్రవారం నర్సంపేట పట్టణానికి చెందిన డఫోడిల్స్ సి.బి.యస్.సి పాఠశాలలో పుల్వామా అమరవీరుల దినోత్సవం సందర్భంగా పాఠశాలలో వీర సైనికుల త్యాగాలను స్మరించుకుంటు ముందుగా పుల్వామా ఘటనలో వీరమరణం పొందిన 42 మంది అమర జవాన్ల ఫోటోలకు పూలమాలవేసి వారి ఆత్మ శాంతి కలగాలని రెండు నిమిషాలు మౌనం పాటించి ఘన నివాళిఅర్పించారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్



చింతల నరెందర్ మాట్లాడుతూ.....పుల్వామా ఘటన 14 ఫిబ్రవరి 2019లో జరిగిందని ఈ ఘటనలో మన దేశానికి చెందిన ఆర్మీ జవాన్లు వీరమరణం పొందారని మాతృభూమి రక్షణ కోసం రాత్రనకా, పగలనకా కష్టపడుతున్న వీర జవాన్లకు నా బిగ్ సెల్యూట్ అంటూ యువత వారిని ఆదర్శంగా తీసుకుని దేశ రక్షణ కోసం ఏ త్యాగానికైనా వెనుకాడకుండా ముందుకు



వెళ్లాలని అంటూ విద్యార్థులకు పుల్వామా ఘటన గురించి వివరించారు.ఈ కార్యక్రమం లో పాఠశాల సెక్రటరీ సాయి కీర్తన రోహిత్ , ప్రధానోపాధ్యాయులు అజీముద్దీన్, జుబేధ ఖాన్,ఉప ప్రధానోపాధ్యాయులు సి. హెచ్ రీటా,శశికల,హెచ్. ఆర్. డి విజయలక్ష్మి ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## పుల్వామా అమరవీరులకు అశ్రు నివాళులు ... తాండ్ర సాంబశివరావు




బాపట్ల (నిజం చెపుతాం)బాపట్ల జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎంపీటీసీ తాండ్ర సాంబశివరావు ఆధ్వర్యంలో బ్లాక్ డే నిర్వహించిన మాజీ సైనికులు. 2019 ఫిబ్రవరి 14 వ తేదీన జమ్మూ కాశ్మీర్ లోని పుల్వామా ప్రాంతంలో ఉగ్రవాదుల దాడిలో అశువులు బాసిన 40 మంది వీర జవాన్ల త్యాగాలను స్మరించుకుంటూ బాపట్ల పట్టణంలో బ్లాక్ డే సందర్భంగా బాపట్ల జిల్లా మాజీ సైనికులు ర్యాలీ నిర్వహించారు. ఎంపీటీసీ తాండ్ర మాట్లాడుతూ దేశం కోసం ప్రాణాలు అర్పించిన పుల్వామా అమరవీరులను ప్రతి ఒక్కరూ స్మరించుకోవలసిన అవసరం ఉంది అని తెలియ జేశారు. పుల్వామా లాంటి ఘటనలను మాజీ సైనికుల తరఫున తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపి, ఇలాంటి పిరికిపందుల చర్యలకు భారతీయ జవాన్లు ఏమాత్రం వెనుకంజ వేసే ప్రసక్తే ఉండదు అని తెలియ జేయటమే కాకుండా, ఉగ్రవాదులను మట్టు బెట్టటానికి భారతీయ సేనలకు అత్యుత్తమమైన శిక్షణ కలిగి ఉంటారు అని తెలియ జేశారు. పుల్వామా ఘటనలో అశువులు బాసిన వీర సైనికుల కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలియ జేసి, అమరవీరులకు జోహార్లు అర్పించి, భారత మాతకు జేజేలు పలికారు. కార్యక్రమంలో బాపట్ల అసోసియేషన్ ఉపాధ్యక్షులు పుట్టా ఆది శేష రెడ్డి, సెక్రటరీ షేక్ కరిమిల్లా, ఉమ్మడి గుంటూరు జిల్లా కో ఆర్డినేషన్ కమిటీ అధ్యక్షులు సుంకర శేషగిరి రావు, బాపట్ల అసోసియేషన్ ముఖ్య సలహాదారులు షేక్ నిజాముద్దీన్, సీనియర్ మాజీ సైనికులు %జష్ట్రజ% కృష్ణా రావు, వల్లూరి భావన్నారాయణ, కే ఆంజనేయులు, పి రాధా కృష్ణ మూర్తి, రుక్మ ధర రావు, బసివి రెడ్డి, పీతా సారథి మొదలగువారు పాల్గొన్నారు.

# ఆక్రమణలతో కుంచుకు పోతున్న ప్రధాన రహదారులు

**- పట్టించుకోని అధికారులు**

**- ఆధికారుల తీరుపై ప్రజల ఆగ్రహం**

మచిలీపట్నం,ఫిబ్రవరి14, నిజం కృష్ణా జిల్లా బ్యూరోకృష్ణా జిల్లా ప్రధాన కేంద్రం అయిన మచిలీపట్నంలో ప్రధాన రహదారులు ఆక్రమణ లతో కుంచుకు పోతున్నాయి.చిరు వ్యాపారస్తులు నుండి పెద్ద వ్యాపారస్తులు వరకు రహదారులను ఆక్రమించుకొని వ్యాపారాలు కొనసాగిస్తున్నారు.అడిగే వారు,పట్టించుకొనే వారు లేకపోవటంతో ఎవరి ఇష్టం వారిదే అన్న చందాన తమ వ్యాపారాలు నిమిత్త ఇష్టా రాజ్యంగా వ్యాపారాలు చేసుకుంటున్నారు.రహదారులను ఆక్రమించుకుంటూ వ్యాపారాలు సాగిస్తుండ టంతో ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు.ప్రధానంగా వాహన దారులు పలు ఇక్కట్లు పడుతున్నారు.ఇటీవల కాలంలో పట్టణంలో వాహనాల సంఖ్య క్రమేణా పెరుగుతోంది.దానికి తగ్గట్లు రోడ్ల విస్తరణ జరగటం లేదు.దానికి తగ్గట్లు రహదారుల వెంబడి వ్యాపారాలు సాగించే వారి సంఖ్య రోజు రోజుకు పెరిగిపోతోంది. ముఖ్యంగా పట్టణానికి ప్రధాన కూడలి అయిన కోనేరు సెంటర్ నుండి జిల్లా పరిషత్ వరకు,అలాగే కోనేరు సెంటర్ నుండి చల్ల రాస్తా సెంటర్, కోటావారి సెంటర్ వరకు గల ప్రధాన రహదారులు వెంబడి చిరు వ్యాపారస్తులు పెద్ద సంఖ్యలో తమ తమ వ్యాపారాలు కొన సాగిస్తున్నారు.సమస్య ఎక్కడ వుందంటే వీరిలో ఎక్కువ శాతం మంది రహదారుల మార్జిన్ లను సైతం దాటి రోడ్ల పైకి మరీ వచ్చి విచ్చల విడిగా వ్యాపారాలు చేసు కుంటున్నారు. దీనికారణ%శీ%గా పట్టణంలో ట్రాఫిక్ సమస్య తలెత్తు తోంది.కొను గోలు నిమిత్తం వాహన చోదకులు రహదారులపై వాహనాలను పార్కింగ్ చేస్తున్నారు.దానికారణంగా రాక పోకలకు ఇబ్బందిగా మారింది.కొంతమంది వ్యాపారస్తులు అయితే దాదాపు రోడ్లపైకి వచ్చి మరీ తమ వ్యాపారాలు సాగిస్తున్నారు.వీరిని నియత్రించాల్సిన అటు పోలీస్ శాఖ గాని,ఇటు మున్సిపల్ అధికారులు కానీ నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఈ సమస్య నానాటికీ పెరుగుతున్న కూడా పోలీస్,మున్సిపల్ అధికారులు ఎందుకు పట్టించు కోవడం లేదని ప్రశ్నిస్తున్నారు.అప్పుడప్పుడు మాత్రమే తుతూ మంత్రంగా చర్యలు తీసుకోవటం తప్పితే స్పష్ట మైన చర్యలు తీసుకోవటం లేదని ప్రజలు మండి పడుతున్నారు. సంవత్స రాలు తరబడి దీనిని పరిష్క రించ లేక పోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రజల ఆగ్రహాన్ని అర్థం చేసుకోవచ్చు.ఎందుకంటే ట్రాఫిక్ రద్దీ ఎక్కువగా వున్నప్పుడు సైతం పోలీసులు ఆక్రమణలను తొలగించటం లేదన్న అపవాదు



ఉంది.రహదారులను ఆక్రమించుకొని వ్యాపారాలు చేసుకొనే వ్యాపారస్తులు పై సరైన చర్యలు తీసుకోవటం లేదు.దానిఫలితంగా వ్యాపారస్తులు తమ ఇష్టాను శారం వ్యాపారాలు కొనసాగిస్తున్నారు.దీని కారణంగా పట్టణ ప్రజలు ట్రాఫిక్ సమస్యను ఎదుర్కొంటున్నారు.సంవత్స రాలు తరబడి ఈవిధంగా వుండ టంతో ప్రజల్లో తీవ్ర ఆగ్రహం వ్యక్త మవుతోంది.ఇప్పటికైనా పోలీస్,మున్సిపల్ అధికారులు సమన్వయంతో పనిచేసి రహదారులను ఆక్రమించుకొని వ్యాపారం చేస్తున్న వ్యాపారుల

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

## ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో బాపట్ల పార్లమెంట్ టిడిపి మహిళ ప్రధాన కార్యదర్శి



బాపట్ల (నిజం చెపుతాం) ఉమ్మడిగుంటూరు- కృష్ణ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే నరేంద్ర వర్మ సూచనల మేరకు గ్రాడ్యుయేట్స్ ఓటర్ల వద్దకు వెళ్లి మొదటి ప్రాధాన్యత ఓటు ఆలపాటి రాజాకి వేయవలసిందిగా కోరుతున్న బాపట్ల పార్లమెంట్ మహిళా ప్రధాన కార్యదర్శి పల్లం సరోజినీ జీవన్, తెలుగు యువత అధ్యక్షుడు ఉమ్మారెడ్డి వెంకటేష్, గ్రామ పార్టీ అధ్యక్షుడు కొండలు, లుదియా, పసుమర్తిఆనంద్ బాబు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది

## దామోదరం సంజీవయ్య జయంతి వేడుకలలో బాపట్ల జిల్లా కలెక్టర్



బాపట్ల (నిజం చెపుతాం) బాపట్లజిల్లా కలెక్టరేట్ నందు సాంఘిక సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య 104 వ జయంతి వేడుకల కార్యక్రమంలో పాల్గొని పుష్పాంజలి ఘటించిన జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి, . ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తో పాటు, డిఎంహెచ్ఓ డాక్టర్ విజయమ్మ, డిఆర్ఓ, ఆర్డీవో గ్లోరియా, సాంఘిక సంక్షేమ శాఖ అధికారి రాజా దెబోరా తదితరులు పాల్గొన్నారు

## అమరవీరులకు ఘన నివాళి



కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ నిజం బ్యూరో( రామరాజు) ఫిబ్రవరి 14: రమణయ్యపేట అడబాల ట్రస్ట్ కార్యాలయంలో పుల్వామా దాడిలో మరణించిన అమరవీరులకు ఘన నివాళి జరిగింది. ఈ సందర్భంగా మాజీ సైనికోద్యోగి ఎస్. శ్రీ నగేష్ మాట్లాడుతూ 2019 ఫిబ్రవరి 14న జమ్మూ కాశ్మీర్లో జాతీయ రహదారిపై భారత భద్రత సిబ్బందిని తీసుకు వెళుతున్న వాహనాలు కాన్వాయ్ పై పుల్వామా జిల్లాలో ఆత్మహృతి దాడి జరగగా 40 మంది సీఆర్పీఎఫ్ జవానులు మరణించారని అన్నారు. పాకిస్తాన్ కి చెందిన ఉగ్రవాద సంస్థ ఈ దాడి చేసిందన్నారు. దీనికి ప్రతిగా ఫిబ్రవరి 26న భారత వైమానిక దళం ఉగ్రవాద శిబిరంపై దాడి చేసి 300 నుండి 350 వరకు ఉగ్రవాదులను హతమార్చిందని శ్రీ నగేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్ ,చింతపల్లి సుబ్బారావు, బుద్ధరాజు సత్యనారాయణ రాజు, నిమ్మకాయల వెంకటేశ్వరరావు, ప్రసాద్ నాయుడు, రాజా తదితరులు పాల్గొన్నారు.

## ఐఐటి జేఈఈ మెయిన్స్ లో కేకేఆర్ గౌతమ్ విద్యార్థులు ఘన విజయం...



కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ నిజం బ్యూరో( రామరాజు) ఫిబ్రవరి 14:-దేశవ్యాప్తంగా నిర్వహించిన ఐఐటి జేఈఈ మెయిన్స్ సెషన్ -1 లో సర్పవరం బ్రాంచ్ డాక్టర్ కేకేఆర్ గౌతమ్ విద్యార్థులు 5 మందికి పైగా 95 % పర్సంటేజ్ సాధించారు. కేకేఆర్ గౌతమ్ పూర్వ విద్యార్థి రామ్ చరణ్ 98.46 % పర్సంటేజ్ సాధించగా, విద్యార్థిని లక్ష్మీ ప్రియ 96.99 % పర్సంటేజ్ సాధించారని కేకెఆర్ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ కే. కోటేశ్వరరావు తెలిపారు. ఇంతటి ఘన విజయానికి కారణం కేకేఆర్ విద్యాసంస్థల్లో నిర్వహించబడే ఫ్యాక్ట్ ప్రోగ్రాం కారణమని, దాన్ని క్షేత్రస్థాయిలో అమలు చేసే ఏం పీ సీ ( %వీజ%) స్టాఫ్ కు ఆ ఘనత దక్కుతుందని ఆయన చెప్పారు. ఈ ఘనత సాధించిన విద్యార్థులను ప్రోత్సహించిన వారి తల్లిదండ్రులను , సిబ్బందిని డైరెక్టర్ శ్రీ అవినాష్,రాజమండ్రి జోన్ డీన్ శ్రీ కిషోర్, ప్రిన్సిపల్ దాదాజీ ఫ్యాకల్టీ ప్రిన్సిపల్ శ్రీ పిఎన్ఆర్ ఇతర సిబ్బంది అభినందించారు.....

# రక్తదానంతో పలువురికి ప్రాణదానం..

**- వాహనదారులు హెల్మెట్ ధరించాలి.**
**- జిల్లా ఎస్పీ బిందు మాధవ్..**

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు ) ఫిబ్రవరి 14: -రక్తదానం చేయడం వల్ల పలువురికి ప్రాణం దానం చేసిన వారు అవుతారని అలాగే ద్విచక్ర వాహనదారులు వారు తప్పక హెల్మెట్ వినియోగించాలని కాకినాడ జిల్లా ఎస్పీ జి బిందు మాధవ్ అన్నారు. హెల్మెట్ ధరించడం వల్ల చాలావరకు ప్రాణ నష్టం తగ్గుతుందని చెప్పారు. శుక్రవారం జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో 36వ జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు సందర్భంగా కాకినాడ సంజయ్ నగర్లో ఉన్న లారీ ఓనర్స్ అసోసియేషన్ కార్యాలయంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ముందుగా హాజరైన డ్రైవర్లకు వారి కుటుంబ సభ్యులకు డాక్టర్ పద్మావతి నేతృత్వంలో రక్తదానం చేయడం హెల్మెట్ ధరించడం వల్ల కలిగే లాభాలను వివరించారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించి ప్రాణాలను కాపాడుకోవాలని పద్మావతి చెప్పారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఎస్పీ జి బిందు మాధవ్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు జరగడం వల్ల ఎక్కువమంది మృతి



చెందుతున్నారని వేగం తగ్గించాలని అలాగే నియమ నిబంధనలు పాటించాలని సూచించారు. ముఖ్యంగా డ్రైవర్లు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని కోరారు. హెల్మెట్ ధరించి ద్విచక్ర వాహనాలను నడపాలని చెప్పారు. అంతకుముందు ఎస్పి బిందు మాధవ్ రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రి, రోటరీ క్లబ్, రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంకులకు సేకరించిన రక్తంను అందించారు. ఈ రక్తదాన



శిబిరంలో పలువురు పాల్గొని రక్త దానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా అధికారి కే శ్రీధర్, కాకినాడ డిఎస్పి మనీష్ దేవరాజ్ పాటిల్, డిఎంహెచ్ఓ జె నరసింహ నాయక్, ట్రాఫిక్ సిఐ ఎన్ రమేష్, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ బి మురళీకృష్ణ, రోడ్ సేఫ్టీ సభ్యురాలు బోడపాటి కాంతం, లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు దాసరి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు సత్యనారాయణ, టీచర్ పావని రవాణా, పోలీస్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కాకినాడ జిల్లా వినియోగదారుల ఫోరం సంచలన తీర్పు...

**- రూ.5 కేసులో రూ.5లక్షల 20వేలు ఫైన్ వేసిన వైనం..**

కాకినాడ జిల్లా అన్నవరం నిజం బ్యూరో ( రామరాజు) ఫిబ్రవరి 14 :-కాకినాడ జిల్లా అన్నవరం దేవస్థానంలో నిబంధనలకు విరుద్ధంగా అధిక రుసుము వసూలు చేస్తున్న మొబైల్ డిపాజిట్ కౌంటర్ కాంట్రాక్టర్కు రూ.5లక్షల భారీ జరిమానా విధించారు. ఈ మేరకు కాకినాడ జిల్లా వినియోగదారుల ఫోరం తీర్పు వెల్లడించింది. గతేడాది నవంబర్ 3న కాకినాడకు చెందిన న్యాయవాది జల్లిగంపల లక్ష్మీనారాయణ అన్నవరం వెళ్లారు. ఆలయంలోని ఓ డిపాజిట్ కేంద్రంలో మొబైల్ ఉంచారు. స్వామిని దర్శనం చేసుకున్న తర్వాత మొబైల్ తీసుకునేందుకు డిపాజిట్ కేంద్రం దగ్గరకు



వెళ్లారు.అక్కడి డిపాజిట్ కేంద్రంలో రూ.10 చెల్లించాలని సిబ్బంది చెప్పారు. అయితే అక్కడ రూ.10 అని బోర్డుపై ఎందుకు రాయలేదని లక్ష్మీనారాయణ ప్రశ్నించారు. వెంటనే ఆలయ అధికారులకు ఫిర్యాదు చేశారు.. వారి నుంచి స్పందన లేకపోవడంతో డిసెంబర్ 4న కాకినాడ జిల్లా వినియోగదారుల ఫోరానికి ఫిర్యాదు చేశారు. అయితే రూ.5 వసూలు చేసేందుకే అనుమతి ఉన్నట్లు గుర్తించారు. విచారణ జరిపిన వినియోగదారుల ఫోరమ్.. లక్ష్మీనారాయణ దగ్గర నుంచి అదనంగా వసూలు చేసిన రూ.5తో పాటు మానసిక క్షోభకు రూ.15 వేలు, కోర్టు ఖర్చులకు రూ.5 వేలు చెల్లించాలని ఆదేశించారు. సదరు గుత్తేదారు.. అన్నవరం దేవస్థానానికి రూ.5 లక్షలు జరిమానా చెల్లించాలని ఫోరం అధ్యక్షుడు సీహెచ్.రఘుపతి వసంతకుమార్, సభ్యులు చెక్కా సుశీ, చాగంటి నాగేశ్వరరావు తీర్పు ఇచ్చారు.

# స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివస్‌ను విజయవంతం చేయాలి

**- నేడు(శనివారం) జరిగే కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలి..**
**- కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ భావన ఐఏఎస్**

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు) ఫిబ్రవరి 14:-ప్రతి నెలా మూడో శనివారం స్వచ్ఛ ఆంధ్ర%-% స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని ప్రతిఒక్కరూ విజయవంతం చేయాలని, ముఖ్యంగా ఈ కార్యక్రమంలో ప్రజలను భాగస్వామ్యం చేయాలని కాకినాడ నగర పాలక సంస్థ కమిషనర్ భావన ఐఏఎస్ సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ సూచనల మేరకు నిర్వహించనున్న ఈ కార్యక్రమంపై కమిషనర్ భావన నగరపాలక సంస్థలోని అన్ని విభాగాల ఉన్నతాధికారులతో సమావేశమయ్యారు. శనివారం స్వచ్ఛ ఆంధ్ర %-% స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా చేపట్టాల్సిన కార్యక్రమాలపై చర్చించారు. వీధులు, డ్రెయిన్లు, పబ్లిక్ టాయిలెట్లను శుభ్రపరచడం, పార్కుల్లో తుప్పల తొలగింపు, ప్రభుత్వ కార్యాలయాలను శుభ్రపరచడం వంటి కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ శనివారం నిర్వహించనున్న స్వచ్ఛ ఆంధ్ర%-% స్వచ్ఛ దివస్‌లో భాగంగా 'సోర్స్%-%రిసోర్స్' థీమ్‌ను నిర్వహించనున్నారు. తడి చెత్త,



పొడి చెత్త, హానికరమైన చెత్తల సేకరణ, తడి చెత్తతో కంపోస్టు తయారీ, అలాగే వ్యర్థాల వేరు చేయడం ద్వారా సంపద సృష్టి కార్యక్రమాలపై అందరికీ అవగాహన కల్పించాలన్నారు. నగర ప్రజలు కూడా కాకినాడను పరిశుభ్రంగా ఉంచేలా అందరికీ అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిన బాధ్యత డివిజన్ నోడల్ ఆఫీసర్లు, స్పెషల్ ఆఫీసర్లదేనని కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ కె.టి.సుధాకర్, డిప్యూటీ కమిషనర్ కే మనోహర్, సెక్రటరీ శ్రీకాంత్ రెడ్డి, ఎంహెచ్ఓ డాక్టర్



పృథ్వీచరణ్, ఎస్ఈ కామేశ్వరరావు, ఈఈ మత్స్యరాజు, టీపీఆర్ఓ శైలజ, మేనేజర్ సత్యనారాయణ, ఆర్ఓ శిరీష్ తదితరులు పాల్గొన్నారు.

### స్వచ్ఛ ఆంధ్ర%-% స్వచ్ఛ దివస్ ర్యాలీలు..

స్వచ్ఛ ఆంధ్ర%-% స్వచ్ఛ దివస్ కార్యక్రమాల్లో భాగంగా శనివారం ఉదయం శారదమ్మ గుడి వద్ద గల నగరపాలక సంస్థ కార్యాలయ ఆవరణలో ప్రతిజ్ఞ, ర్యాలీ కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు నగరపాలక అధికారులు తెలిపారు.

## వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి



**- ట్రాఫిక్ రూల్స్ పాటించాలి**
**- ట్రాఫిక్ ఎస్ఐ సురేందర్**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఫిబ్రవరి 14 (నిజం చెపుతాం)వనపర్తి జిల్లా కేంద్రంలో పాలిటెక్నిక్ ముందర టూ వీలర్స్ వెహికల్స్ చెకింగ్ చేయడం జరిగింది. అలాగే బైకు మీద వెళ్లి వ్యక్తులు హెల్మెట్



తప్పనిసరిగా ధరించాలి బైక్ పై ముగ్గురు వ్యక్తులు వెళ్లకూడదు, అదే విధంగా బైకుపై చాలాన్లు పరిశీలించడం, అదేవిధంగా కచ్చితంగా వాహనానికి నెంబర్ ప్లేట్ ఉండే విధంగా చూసుకోవాలని ట్రాఫిక్ ఎస్ఐ సూచనలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వనపర్తి టౌన్ ఎస్ఐ హరిబాబు, ఏఎస్ఐ నిరంజన్, కానిస్టేబుల్స్ రాజు, నాగరాజు, పాల్గొన్నారు.

## ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలకు అందమైన చిత్రలేఖనం




**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఫిబ్రవరి 14 (నిజం చెపుతాం)విద్యార్థులు ఉదయం నుంచి సాయంత్రం వరకు పాఠశాలలో ఉంటూ జ్ఞానాన్ని ఆర్జిస్తు తమ ఆశయ సాధన కోసం కృషి చేస్తుంటారు.అలాంటి పవిత్రమైన ప్రదేశాన్ని పిల్లల ఆశయాలకు అనుగుణంగా వారికి కొత్త ఆలోచనలు, ప్రేరణ కలిగించే విధంగా అందమైన చిత్రలేఖనం చేయించాలి అనుకున్న జిల్లా కలెక్టర్ ఆదర్శ్ హైదారాబాద్ లో ఉండే విజయ్ స్వాతి తో మాట్లాడి అందమైన చిత్ర లేఖనం చేయించారు.అదే విధంగా ప్రభుత్వ వైద్య శాలకు వచ్చే రోగులకు పరిసరాలు అందంగా కనిపించేందుకు వైద్య శాలకు, అదేవిధంగా మెడికల్ కళాశాలకు సైతం ప్రేరణాత్మక చిత్ర లేఖనం చేయిస్తున్నారు. ఇది మన వనపర్తి జిల్లాకు చిరస్మరణీయం లాంటివి.

## సబ్ రిజిస్టర్ కార్యాలయం ముందు ప్రభుత్వ సేవల రుసుము వివరాల బోర్డును ఏర్పాటు చేయాలి

ఆదోని ఫిబ్రవరి 14 (నిజం న్యూస్ రిపోర్టర్ శంకర్ ) సబ్ రిజిస్టర్ కార్యాలయంలో ప్రజలకు ప్రభుత్వం నుండి ఎలాంటి సేవలు అందుతున్నాయి వాటికి సంబందించి ప్రభుత్వానికి చెల్లించాల్సిన రుసుములు వంటి పూర్తి వివరాలతో కూడిన బోర్డును కార్యాలయం ముందు ఏర్పాటు చేయాలని పలువురు ప్రజలు కోరుతున్నారు సబ్ రిజిస్టర్ కార్యాలయం అంటేనే దోపిడీకి కేరాఫ్ అడ్రస్ గా మారిందనే భావన ప్రజల్లో నాటుకుపోయిందని ప్రజలు తమ ఆస్తులను రిజిస్టర్ చేయించుకోవడానికి వెళ్తే అక్కడున్న కొందరు డాక్యుమెంట్ రైటర్లు వివిధ ఫీజులు పేరుతో అధికారులకంటూ విచ్చలవిడిగా వసూళ్లు చేస్తున్నారనే ఆరోపణలు బలంగా ఉన్నాయి అందువల్ల రిజిస్ట్రేషన్ల కోసం వచ్చే ప్రజలకు ప్రభుత్వ రుసుము వివరాలను బహిరంగంగా కార్యాలయం ముందు బోర్డును ఏర్పాటు చేయాలని పలువురు ప్రజలు డిమాండ్ చేస్తున్నారు



# ప్రతి సబ్జెక్టులో ఉత్తమ ఫలితాలు సాధించాలి

**- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా:**
**- సాంఘీక సంక్షేమ గురుకుల విద్యాలయం ఆకస్మిక తనిఖీ:**



తంగళ్లపల్లి, ఫిబ్రవరి14, ( ని జ ం చెపుతాం)విద్యార్థులంతా ప్రతి సబ్జెక్టులో ఉత్తమ ఫలితాలు సాధించేలా నిత్యం సాధన చేయాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. తంగళ్లపల్లి మండలం బద్దెనపల్లి సాంఘీక సంక్షేమ గురుకుల రెసిడెన్షియల్ విద్యాలయాన్ని కలెక్టర్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా కిచెన్, స్టోర్ రూంలోని బియ్యం, ఇతర ఆహార పదార్థాలను సిద్ధం చేసే సరుకుల నాణ్యతను పరిశీలించారు. అనంతరం 6వ తరగతి నుంచి 12 వ తరగతి వరకు ప్రతి తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థులతో మాట్లాడారు. మొత్తం ఎందరు విద్యార్థులు ఉన్నారు? ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. విద్యాలయం ఆవరణ, పరిసరాలు శుభ్రం చేయించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా మ్యాథ్స్, బాటనీ పాఠ్యాంశాలు బోధించారు. ఆయా పాఠ్యాంశాల్లో అనుమానాలు నివృత్తి చేశారు. అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు. పబ్లిక్ పరీక్షల్లో విద్యార్థులు 10 జీపీఏ సాధించేలా సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో విద్యాలయం ప్రిన్సిపాల్ పద్మ, టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఫిబ్రవరి 14 ( నిజం చెబుతాం )కాప్రా మండల పరిధిలోని 38 మంది లబ్ధిదారులకు( 38 లక్షల రూపాయలు ) కాప్రా తహసిల్దార్ కార్యాలయంలో కల్యాణ లక్ష్మి, షాది ముభారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన హామీలలో కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ లబ్ధిదారులకు గత ప్రభుత్వం ఇచ్చిన ఒక లక్ష 116 రూపాయలతో పాటు తులం బంగారం కూడా ఇస్తామని హామీ ఇచ్చారు ఇచ్చిన హామీ ప్రకారం లబ్ధిదారులకు తులం బంగారం కూడా ఇస్తే పేదింటి ఆడపిల్లలకు ఎంతో లాభం చేసినట్లు ఉంటుందని ఇకనైనా రాబోయే లబ్ధిదారులకు తులం బంగారం కూడా అందజేయాలని కోరారు ఈ కార్యక్రమంలో కాప్రా మండల తహసిల్దార్ సుచరిత , కార్పొరేటర్ స్వర్ణ రాజు శివమణి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గౌడ కులస్తుల అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తా



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఫిబ్రవరి 14 ( నిజం చెబుతాం )గౌడ కులస్తుల అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు.శుక్రవారం డాక్టర్ ఏ ఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీసీ వెల్ఫేర్ నుండి మంజూరైన కటమయ్య కిట్స్ నీ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఏడుగురు లబ్ధిదారులకు ఆయన అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గౌడ సంఘం వారికి ఎలాంటి ఆపద వచ్చిన తను ముందు వుంటాను అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ కార్పొరేటర్ ప్రభుదాస్, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు మహేష్ గౌడ్, జంపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ నేతలపై రాజాసింగ్ సంచలన వ్యాఖ్యలు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఫిబ్రవరి 14 ట నిజం చెబుతాం )గోషామహల్ బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ తన పార్టీపై సంచలన వ్యాఖ్యలు చేశారు. పార్టీలో వేధింపులు తట్టుకోలేక పోతున్నానని.. వెళ్లిపొమ్మంటే వెళ్లిపోతానని వాపోయారు.గోల్కొండ అధ్యక్ష పదవిని ఎస్ సీ లేదా బీసీ వ్యక్తికి ఇవ్వాలని తాను సూచిస్తే ఎం ఐ ఎం తో కలిసి తిరిగే వ్యక్తికి ఇచ్చారని మండిపడ్డారు. ప్రత్యర్థులతో పాటు సొంత పార్టీలోనూ యుద్ధం చేయాల్సి వస్తోందని, కొందరి బ్రోకరిజం వల్లే పార్టీ వెనుకబడిందని విమర్శించారు.

# జిల్లాకు పి.యం శ్రీ,సర్వ శిక్ష అభియాన్ కింద నిధులను మంజూరు

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఫిబ్రవరి 14 (నిజం చెపుతాం)సెక్రటరీ ఎడ్యుకేషన్ డా. యోగితా రాణా శుక్రవారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్లు, విద్యా శాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి కేంద్ర ప్రభుత్వ నిధుల వినియోగం పై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా సెక్రటరీ ఏడ్యూకేషన్ డా,యోగిత రానా మాట్లాడుతూ పిఎం శ్రీ, సర్వ శిక్ష అభియాన్ కింద ప్రతి సంవత్సరం పాఠశాలల్లో మౌలిక వసతులు , క్షేత్రస్థాయి పరిశీలనల కొరకు విడతల వారీగా నిధులు విడుదల చేస్తుందని, కానీ చాలా జిల్లాలో 50 శాతం సైతం ఖర్చు చేయడం లేదని చెప్పారు.నిధులు ఖర్చు చేసి యూటిలైజేషన్ సర్టిఫికెట్ పంపిస్తే తిరిగి నిధులు విడుదల చేస్తారని తెలిపారు.అనంతరం కలెక్టర్ సమీక్ష నిర్వహిస్తూ గ్రీన్ స్కూల్, ఆత్మ రక్షణ, క్షేత్ర స్థాయి పరిశీలన, మౌలిక సదుపాయాలు, స్పోర్ట్స్, సైన్స్ బడ్జెట్ తదితర విభాగాలకు లక్షల్లో నిధులు విడుదల చేయడం జరిగిందని వాటి ఖర్చులు మాత్రం జరగటం లేదన్నారు.ఫిబ్రవరి, 20 లోపు నిధులు అన్ని ఖర్చు చేయాలని యం. ఈ. ఓ లు, పి.యం. శ్రీ ప్రదానోపాధ్యాయులను ఆదేశించారు.పి.యం. శ్రీ కింద జిల్లాలో (6) ప్రాథమిక పాఠశాలలు, 15 ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. పి.యం శ్రీ పాఠశాలలు వారం రోజుల్లో నిధులు ఖర్చు చేసి నివేదిక ఇవ్వాలని,ఆపార్ నమోదు సైతం త్వరగా పూర్తి చేయాలని యం. ఈ. ఓ లను ఆదేశించారు.అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, జిల్లా విద్యా శాఖ అధికారి అబ్దుల్ ఘనీ, మండల విద్యా అధికారులు, పి.యం శ్రీ



ప్రధానోపాధ్యాయులు, పంచాయతీ రాజ్ ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర సిసిఐ నూతన అధ్యక్షుడిగా మామిడి భీమ్ రెడ్డి నియామకం



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఫిబ్రవరి 14 (నిజం చెపుతాం) ఇటీవల హైదరాబాద్, మాసబ్ ట్యాంక్ లో రెడ్ క్రాస్ భవన్ హాలులో జరిగిన వినియోగదారుల సమైక్య రాష్ట్ర సదస్సు లో జాతీయ సి. సి. ఐ చీఫ్ పాటర్న్ డాక్టర్ అనంతశర్మ సీసీఐ సభ్యుల ఏకగ్రీవ తీర్మానం ను ప్రాతిపదికగా తీసుకొని, నేడు తెలంగాణ రాష్ట్ర సీసీఐ నూతన అధ్యక్షులుగా మామిడి భీమ్ రెడ్డి ఎంపికైనట్టు అధికారికంగా ఉత్తర్వులు విడుదల చేశారు. మామిడి భీమ్ రెడ్డి గారు పింజర్ల గ్రామం, కొత్తూరు మండలం, రంగా రెడ్డి జిల్లాకు చెందినవారు. వీరు గతంలో సేవా కార్యక్రమాలలో 2019- 20 సంవత్సరానికి గాను రాష్ట్రపతి చేతుల మీదుగా గోల్డ్ మెడలను అందుకున్నారు. అంతేకాకుండా గవర్నర్ చేతుల మీదుగా 16 గోల్డ్ మెడల్స్ మరియు 18 సేవా అవార్డులు అందుకున్నారు. ప్రస్తుతం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, హైదరాబాద్ జిల్లా చైర్మన్ గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. రెడ్ క్రాస్ హైదరాబాద్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో పేదలకు ఉచిత మెడికల్ క్యాంపులు, రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసి, పేదలకు ఉచితంగా మందులు పంపిణీ మరియు ఆపదలో రక్తం అవసరం అయిన సందర్భాలలో ఎంతో మందికి ఆపదలో చేయూతనందించారు. దీంతోపాటు ప్రధానమంత్రి టీవీ ముక్త్ భారత్ అభియాన్ పథకంలో పేదలకు ఆరు నెలల పాటు ఉచితంగా న్యూట్రిషనల్ ఫుడ్ బాస్కెట్ కిట్లను అందించడంలో సహకారం అందించారు. అలాగే మాసబ్ ట్యాంక్ లో ప్రధానమంత్రి భారతీయ జన ఔషధ మెడికల్ షాపు ను త్వరలో ప్రారంభించి పేదల కు తక్కువ ధరలో మందులు అందించనున్నారు. రెడ్ క్రాస్ హైదరాబాద్ జిల్లా శాఖ కార్యాలయంలో బ్లడ్ సెంటర్ ను ఏర్పాటు చేసి తల సేమియా పేషెంట్లకు, గర్భిణీ స్త్రీలకు, అకస్మాత్తుగా జరిగిన ప్రమాదాలతో గాయపడిన వారికి రక్తం అందించనున్నారు. ఇప్పటివరకు సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పనిచేసిన భీమ్ రెడ్డి గారు సేవా కార్యక్రమాలను కొనసాగిస్తూ, ఇప్పటినుంచి వినియోగదారుల సంక్షేమం కోసం వారి యొక్క హక్కులను సంరక్షించడం కొరకు



రాష్ట్రం మొత్తం మీద 33 జిల్లాల్లో కమిటీలను ఏర్పాటు చేసి వందరోజుల కార్యాచరణను నిర్దేశించుకుని రాష్ట్రమంతా పనిచేస్తామని ఈ సందర్భంగా తెలిపారు. నా మీద నమ్మకం, భరోసాతో రాష్ట్ర బాధ్యతలు అప్పగించి తెలంగాణ రాష్ట్ర సిసిఐ అధ్యక్షుడిగా నియమించిన జాతీయ చిప్ పాటర్న్ డాక్టర్ అనంత శర్మ కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. వీరితో పాటుగా నేషనల్ సిసిఐ ప్రెసిడెంట్ ప్రీతి పాండ్యాకి, ఉప అధ్యక్షులు అరుణ్ కుమార్ కి, సెల్వ రాజు కి, చదలవాడ హరిబాబు కి, నేషనల్ సెక్రటరీ శంకర్ లాల్ చౌరాసి కి, శివపార్వతి కి ధన్యవాదాలు తెలిపారు.

# స్వేరోస్ నాయకుల మీద అక్రమ కేసులు...

**- వనపర్తి జిల్లా స్వేరోస్ అధ్యక్షులు దేవని ప్రకాష్**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఫిబ్రవరి 14 (నిజం చెపుతాం)నాగర్ కర్నూల్ జిల్లా తెలకపల్లి మండలం లో మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్నటువంటి, చందన, వైష్ణవి,అనే ఇద్దరు విద్యార్థినిలకు ఫుడ్ పాయిజన్ అయి అస్వస్థకు గురైన విషయం తెలిసినది,ఈ విషయాన్ని తెలిసిన తక్షణమే స్థానిక స్వేరో జిల్లా నాయకులు స్పందించి విద్యార్థుల పక్షాన నిలబడడం దాన్ని తప్పుగా భావిస్తూ స్వేరో జిల్లా నాయకుల మీద అక్రమ కేసులు పెట్టడం సరికాదు. విద్యార్థుల హక్కుల కోసం స్వేరో విద్యార్థి సంఘులు, పోరాటం చేయడం తప్పుగా భావించి తప్పుడు కేసులు పెట్టడం సరికాదు.అధికారులు కూడా గుర్తించాలి తము చేయవలసినటువంటి పనులను పక్కనపెట్టి,ఫుడ్ పాయిజన్ కు కారణమైనటువంటి ప్రిన్సిపాల్ ను మరియు హాస్టల్ వార్డెన్ పై చర్యలు తీసుకోకుండా, నాణ్యమైన ఫుడ్ అందించడం లేదని ప్రశ్నించినటువంటి స్వేరో విద్యార్థి నాయకుల పైన పోలీసులు కేసులు పెట్టడం సరికాదు.మీరు తక్షణమే స్వేరో నాయకుల మీద పెట్టినటువంటి కేసులను రిటన్ తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం.లేదంటే త్వరలో అఖిలపక్ష కుల సంఘాల ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం పెట్టుకొని,భారీ ఎత్తున తెలకపల్లి మండలం పి ఎస్ ఎదురుగా భారీ ధర్నా చేయడం జరుగుతుంది.డాక్టర్ బాబాసాహెబ్ అందించినటువంటి హక్కు ఇది, పర్యవేక్షణ సక్రమంగా లేనప్పుడు సంఘాలుగా ఏర్పడి పర్యవేక్షణ అధికారులను ప్రశ్నించడం సంగనాయకుల హక్కు అని రాజ్యాంగమ్ లో పేర్కొన్నది. మేము రాజ్యాంగబద్ధంగానే ప్రశ్నించినము రాజ్యాంగ విరుద్ధంగా మేము లేము విద్యార్థులకు సరైన మెనూ అందించకుండా నిధులను పక్కదారి పట్టిస్తున్నటువంటి అధికారులపై మీరు చర్యలు తీసుకోండి.వనపర్తి జిల్లా స్వేరో కమిటీ తరపున డిమాండ్ చేస్తున్నాం.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు దేవుని ప్రకాష్



స్వేరో, ఉపాధ్యక్షులు తోలు రామకృష్ణ స్వేరో,ఆర్గనైజింగ్ సెక్రటరీ పరమల ప్రకాష్ స్వేరో,జనరల్ సెక్రటరీ అశోక్ స్వేరో,మరియు స్వేరో జిల్లా నాయకులు పాల్గొన్నారు.

# యజమానులు సరైన పత్రాలు చూపెట్టి వాహనాలను తీసుకేళ్ళవచ్చు

**- ఎస్పీ అఖిల్ మహాజన్:**

రాజన్న సిరిసిల్ల జిల్లా, పిబ్రవరి 14, (నిజం చెపుతాం)జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో పలు సందర్భాల్లో స్వాధీనం చేసుకున్న వాహనాలను మరియు వివిధ సందర్భలలో సీజ్ చేయబడిన 64 వాహనాల యజమానులు 6 నెలలలోపు సరైన పత్రాలు చూపెట్టి అట్టి వాహనాలను తీసుకవేళ్ళచు అని జిల్లా ఎస్పీ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలోని ఆయా పోలీస్ స్టేషన్లలో పలు సందర్భాల్లో స్వాధీనం చేసుకున్న వాహనాలు, యజమానులు తీసుకోకుండా ఉన్న వాహనాలు,గుర్తు తెలియని 64(ఆటోలు 06, కార్స్ 03, ద్విచక్రవాహనాలు 55.)వాహనాలను జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ కి తరలించడం జరిగిందని, అట్టి వాహనాల యజమానులు ఆరు నెలల వ్యవధిలో సరైన ధృవ పత్రాలను చూపించి తిరిగి తీసుకోవచ్చని, ఒకవేళ వాహన యజమానులు లేనియెడల వారి కుటుంబ సభ్యులు సరైన పత్రాలు చూపెట్టి తీసుకవేళ్ళచు అని, లేని పక్షంలో ప్రభుత్వ నిబంధనలను అనుసరించి 6 నెలల తరువాత వాహనాలను వేలం వేయడం జరుగుతుంది అని అన్నారు. వాహన యజమానులు సంబంధిత పత్రాలతో నేటి నుండి ఆరు నెలల లోపు థాదూర్ నందు గల పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో మోటార్ వెహిల్ సెక్షన్ నందు సంప్రదించాలని ఇతరత్రా సమాచారం కోసం 87126 56428 ,90009 10619 ఫోన్ నంబర్లను సంప్రంచాలని తెలిపారు. నోట్ :వాహన యజమానులు 6 నెలలలోపు తీసుకపోనీ వాహనాలకు వేలం వేయడం జరుగుతుందని,ఈ యొక్క వేల%శీ% 6 నెలల తరువాత



నిర్వహించడం జరిగుతుందని,వేలం తేదీ ఎప్పుడు అనేది మేము మీకు తెలియజేస్తాము.

# ఉప్పల్ మహంకాళి ఆలయ ట్రస్టీ బోర్డు ప్రమాణ స్వీకారం

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఫిబ్రవరి 14 ( నిజం చెబుతాం )ముఖ్య అతిథిగా హాజరైన మందుముల పరమేశ్వర్ రెడ్డి,ఛైర్మన్ గా తెల్కల మోహన్ రెడ్డి, ధర్మకర్తల ప్రమాణ స్వీకారంఉప్పల్ మహంకాళి ఆలయ దేవాదాయ ధర్మాదాయ ట్రస్టీ బోర్డు ఛైర్మన్, ధర్మకర్తలు శుక్రవారం ప్రమాణ స్వీకారం చేశారు.ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు ఛైర్మన్ గా తెల్కల మోహన్ రెడ్డి, ధర్మకర్తలుగా మాశెట్టి రాఘవేంద్ర కుమార్, మీనంపల్లి అండాలు గుమ్మడెల్లి కృష్ణ,అలుగుల అనిల్ కుమార్ ప్రమాణ స్వీకారం చేయించారు. ఉప్పల్ లో ఎంతో ప్రతిష్టాత్మకమైన మహంకాళి ఆలయం దేవాదాయ ధర్మాదాయ శాఖ పరిధిలోకి ఇటీవలనే వచ్చింది. ఈ నేపథ్యంలో ఆలయ ట్రస్టీ బోర్డు ప్రథమ కమిటీ శుక్రవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమం లో దేవాలయ ఈఓ వీరేశం ఇన్స్పెక్టర్ ప్రణీత్ కందికంటి అశోక్ గౌడ్ సల్ల రాజి రెడ్డి,బాకారం లక్ష్మణ్ బొపన్నపల్లి సుధాకర్ రెడ్డి గారు బజారు జగన్నాథ్ గౌడ్ బిక్కుమళ్ల అంజయ్య గుప్తా,చెన్ రెడ్డి రఘుపతి



రెడ్డి బిక్కుమళ్ల రమేష్ గుప్తా,విపిన్ అగర్వాల్ ,ఈగ శంకర్ ముదిరాజ్ ,ఈగ ఆంజనేయులు పాశికంటి నాగరాజ్,లింగంపల్లి రామకృష్ణ ,శామీర్పేట్ రాకేష్ రెడ్డి మీనంపల్లి శ్రీశైలం,తెల్కల రవీందర్ రెడ్డి,పూజల ప్రభాకర్,భూసం రఘునాథ్ రెడ్డి ,ఆగం రెడ్డి ,తుమ్మల దేవి రెడ్డి ,భాస్కర్ రెడ్డి ,వర్కాల మదన్ గౌడ్ ,సల్ల ప్రభాకర్ రెడ్డి మీనాంపల్లి చందర్ గౌడ్ మీనాంపల్లి కృష్ణ గౌడ్ ,గుమిడెలి నర్సింహా,సోమ్ బాలమణి,భాస్కర్ రెడ్డి ,తుమ్మల రాజేందర్ రెడ్డి



గుమిడెలి భాస్కర్ ,గుమిడెలి మల్లేష్ ,గుమిడెలి బులెట్ కృష్ణ గుమిడెలి అశోక్ ,గుమిడెలి సురేష్ ,గుమిడెలి జాంగా రామ్ గుమిడెలి పురుషోత్తమ్ ,పస్తం శ్రీరాములు ,తూర్పాటి జంగయ్య , పస్తం శ్రవణ్ గుమిడెలి బాలరాజ్ , పొట్లూరి నర్సింహా ,గుమిడెలి కిషోర్ ,ఉప్పల్ మహంకాళి బస్తి వాసులు ,ఉప్పల్ కుమ్మరి సంఘము నాయకులు ,ఉప్పల్ గౌడ సంఘము నాయకులు , ఉప్పల్ వైశ్య సంఘము నాయకులు పురప్రముఖులు పాల్గొన్నారు

## పార్టీ నేతలపై రాజాసింగ్ సంచలన వ్యాఖ్యలు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఫిబ్రవరి 14 ట నిజం చెబుతాం )గోషామహల్ బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ తన పార్టీపై సంచలన వ్యాఖ్యలు చేశారు. పార్టీలో వేధింపులు తట్టుకోలేక పోతున్నానని.. వెళ్లిపొమ్మంటే వెళ్లిపోతానని వాపోయారు. గోల్కొండ అధ్యక్ష పదవిని ఎస్ సీ లేదా బీసీ వ్యక్తికి ఇవ్వాలని తాను సూచిస్తే ఎం ఐ ఎం తో కలిసి తిరిగే వ్యక్తికి ఇచ్చారని మండిపడ్డారు. ప్రత్యర్థులతో పాటు సొంత పార్టీలోనూ యుద్ధం చేయాల్సి వస్తోందని, కొందరి బ్రోకరిజం వల్లే పార్టీ వెనుకబడిందని విమర్శించారు.

## బోనకల్ ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుల నిర్లక్ష్యం

**- ఉపాధ్యాయుల నిర్లక్ష్యం కారణంగా ఓ విద్యార్థి చెయ్యి విరిగిన వైనం**
**- ఖమ్మం ఓ ప్రైవేట్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్న 9వ తరగతి విద్యార్థి**
**- గాయాలైన విద్యార్థిని పట్టించుకోని ఉపాధ్యాయులు**

బోనకల్. ఫిబ్రవరి 14. నిజం చెపుతాం:వివరాలలోకి వెళితే.బోనకల్ గ్రామానికి చెందిన మాలోతు గౌతం బోనకల్ ప్రభుత్వ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్నాడు. శుక్రవారం రోజున రోజు మాదిరిగానే పాఠశాలకు గౌతమ్ వెళ్ళాడు కానీ అక్కడ మరి కొంతమంది విద్యార్థులతో కలిసి ఉండగా ఓ విద్యార్థి గౌతమ్ నీ నెట్టడంతో కిందపడ్డ గౌతమ్ ఎడమ చేయి విరిగింది. ఇది తెలుసుకుని ఉపాధ్యాయులు బోనకల్ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు కానీ అక్కడ వైద్యులు చేయి విరిగింది కాబట్టి ఖమ్మం ఆసుపత్రికి తీసుకెళ్లాలని సూచించారు. దీంతో నిరుపేద కుటుంబానికి చెందిన గౌతం తల్లిదండ్రులు ఏం చేయాలో తోచక ఖమ్మం ఆసుపత్రికి తీసుకెళ్లారు కానీ ప్రభుత్వ ఉపాధ్యాయులు మాత్రం ఎవరు కూడా విద్యార్థి తో కలిసి ఖమ్మం ఆసుపత్రికి వెళ్లలేదు కనీసం ఫోన్ ద్వారా కూడా విద్యార్థి యోగ క్షేమాలు తెలుసుకోకపోవడం విడ్డూరం...విద్యార్థులకు తల్లి తండ్రి తర్వాత గురువులే ఆరాధ్య దైవం అని పెద్దలు చెబుతుంటారు... కానీ ప్రభుత్వ పాఠశాలలో ఒక నిరుపేద కుటుంబానికి చెందిన విద్యార్థికి తీవ్ర గాయాలు అయితే ఆ ఉపాధ్యాయులు మాత్రం నామమాత్రంగా స్పందించి చేతులు దులుపుకోవడమే కాకుండా కనీసం ఫోన్ ద్వారా కూడా సమాచారం తెలుసుకోలేదు...గౌతమ్ కుటుంబ సభ్యుల్లో ఒకరు ఏం జరిగిందో తెలుసుకోవటానికి బోనకల్ ప్రభుత్వ హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయుడికి ఫోన్ ద్వారా సమాచారం అడగగా ఆ ఉపాధ్యాయుడు సమాధానం ఇస్తూ పిల్లగాళ్లు వాళ్లలో వాళ్ళు నేట్టుకొని కిందపడి చేతులు ఇరగ కొట్టుకుంటే మాకేంటి సంబంధం అని మేము ఏమి చేయాలని నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చారు...

ఆ విద్యార్థికి కేవలం చేయి విరిగింది కాబట్టి ప్రాణాలతో బయటపడ్డాడు.. అదే కిందపడే క్రమంలో ఆ విద్యార్థి ఏ రాయి మీద పడి తలకి దెబ్బ తగిలితే ఈ ప్రమాదం ప్రాణానికి హాని కలిగించే ది... ఇంత జరిగినా కూడా బోనకల్ ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు ప్రవర్తించిన తీరు గౌతం



తల్లిదండ్రులను ఆవేదనకు గురిచేసింది. మరోవైపు ప్రస్తుతం ఖమ్మం ప్రవేట్ ఆసుపత్రిలో వైద్య చికిత్సకి డబ్బులు లేక ఆ తల్లిదండ్రులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు సమాచారం..ఉపాధ్యాయులు ఇప్పటికైనా స్పందించి విద్యార్థి తల్లిదండ్రులతో మాట్లాడి గౌతమ్ వైద్య ఖర్చులకు ఉపాధ్యాయులకు చేతనైనంత సహాయం చేయాలని స్థానికులు కోరుతున్నారు.

## వృద్ధాప్య పింఛన్లు పితామహుడు దామోదరం సంజీవయ్య



భరతదేశ తొలి దళిత అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడుంధ్రప్రదేశ్ రాష్ట్ర 2వ ముఖ్యమంత్రి సంజీవయ్య గారి జయంతి సొంత లాభం కంటే ప్రజల సంక్షేమమే ధ్యేయంగా బావించే వారిలో ముందు వరుసలో వుండే నాయకుడు దామోదరం సంజీవయ్య ఇందుకు అయన చేసిన సేవలే నేటికీ అమలవుతున్నయి అనడనికి అయన నిడరంబర జీవితనీకి నిదర్శనమే వృద్యప్ప పింఛన్ల పథకం తన తల్లితో పాటు దేశంలో ఉన్న వృద్దులలందరికి మంచి చేయాలనే తపన పడుతున్నపుడు అప్పుడు వారికోసం ఆ మనసులో నుంచి వచ్చిన గొప్ప పథకమే ఈ వృద్ధాప్య పింఛన్లు. దేశంలో మొట్టమొదటిసారిగా పింఛన్లు పథకాన్ని మన రాష్ట్రం నుండే అమలు చేశారు. మన రాష్ట్రంతో పాటు దేశంలో ఉన్న అర్హులందరికీ ఈ పథకం నేటికీ ప్రభుత్వాలు అమలు చేస్తున్నాయి.వారి ముందు చూపే నేడు వృద్ధుల ముఖంలో వెలుగులు

**సేకరణ ఆనంద అనుదీప్**




## సుష్మ స్వరాజ్ చిత్రపటానికి నివాళు లర్పించిన గోనె శ్రీకాంత్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఫిబ్రవరి 14 ( నిజం చెబుతాం )తెలంగాణ చిన్నమ్మ పద్మ విభూషణ్ మాజీ కేంద్ర మంత్రి స్వర్గీయ సుష్మా స్వరాజ్ జయంతి పురస్కరించుకుని బిజెపి చిల్కానగర్ డివిజన్ శాఖ ఆధ్వర్యంలో ·చిల్కానగర్ చౌరస్తాలో వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. బిజెపి చిల్కానగర్ డివిజన్ అధ్యక్షులు గోనె శ్రీకాంత్ మాట్లాడుతూ సుష్మా స్వరాజ్ భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షురాలుగా, ఢిల్లీ ముఖ్యమంత్రిగా కేంద్ర మంత్రిగా దేశప్రజలకు తన సేవలు అందించారని సుష్మా స్వరాజ్ పార్లమెంట్ లో ప్రతిపక్ష నాయకురాలుగా ఉండి ఆనాడు తెలంగాణ ఏర్పాటు కోసం పార్లమెంటులో బిల్లు పెట్టాలని మేము మా పార్టీ భారతీయ జనతా పార్టీ చిన్న రాష్ట్రాలకు అనుకూలం అని తెలంగాణ ప్రజలది న్యాయమైన కోరిక అని కాంగ్రెస్ పార్టీని మీరు బిల్లు పెట్టడండిని మేము మద్దతు ఇస్తామని ఖచ్చితంగా తెలంగాణ రాష్ట్రం వస్తుందని ప్రత్యేక రాష్ట్రం కోసం బిజెపి కట్టుబడి ఉందని ఎవరూ ఆత్మహత్యలు చేసుకోవద్దు అని రాబోయే తెలంగాణ ను మీరు చూడాలని తెలంగాణ యువతకు సుష్మా స్వరాజ్ బరోసా ఇచ్చారని అందుకే అమెను తెలంగాణ చిన్నమ్మగా తెలంగాణ ప్రజలు పిలుస్తామని గోనె శ్రీకాంత్ అన్నారు.ఈకార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు గోనె అంజయ్య, మెద్యుల వీరారెడ్డి, గొట్టిముక్కల ప్రదీప్ కుమార్, తిరుపతి సత్యనారాయణ యాదవ్, పారుపాటి రాంరెడ్డి, కావాలి నర్సింహ్మా ముదిరాజ్ , పోలోజు శ్రీనివాస్ చారి, కాసుల రామకృష్ణ గౌడ్, ఎక్కలదేవి నర్సింహ్మాలు, సుమన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## రంగరాజన్ ను పరమర్శించిన మంద కృష్ణ మాదిగ

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ఫిబ్రవరి 14టనిజంచెబుతాం)చిలుకూరు దేవస్థానం ప్రధాన అర్చకులు రంగరాజన్ ని పరామర్శించిన మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి మంద కృష్ణ మాదిగ రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలంలోని చిలుకూరు లో గల బాలాజీ దేవాలయం ప్రధాన అర్చకులు రంగరాజన్ ఇటీవల దాడికి గురి కాగా ఎం ఆర్ పి ఎస్ అధినేత మంద కృష్ణ మాదిగ శుక్రవారం వారిని పరామర్శించడం జరిగింది.రంగరాజన్ తో మాట్లాడి సంఘటన జరిగిన తీరును వివరాలు తెలుసుకున్నారు.వారికి మనోధైర్యంతో ఉండాలని తెలిపారు.



## బూదాల మనోజ్ పై దాడి చేసిన నిందుతులను అరెస్ట్ చేసిన పోలీసులు

**- వైరా ఏసీపీ రహేమాన్**

బోనకల్. ఫిబ్రవరి 14. నిజం చెబుతాం:మండల వ్యాప్తంగా గత కొంతకాలంగా సంచలనం రేపిన వార్త ఆర్మీ జవాన్బూదాల మనోజ్ పై దాడి చేసిన నిందుతులను అరెస్ట్ చేసి విచారిస్తునట్లు వైరా ఏసీపీ రహేమాన్ తెలిపారు.నాగులవంచలోని పెట్రోల్ బంక్ లో జరిగిన ఘర్షణకు సంబంధించిన కేసు విచారణలో భాగంగా ఫిబ్రవరి 11 న చింతకాని పోలీస్ స్టేషన్ కు వచ్చిన తనపై అక్కడే ఉన్న గోవిందాపురం (ఎల్) గ్రామానికి చెందిన ఉమ్మినేని రమేష్, చింతకానికి చెందిన లగడపాటి సాయిలను అనే వ్యక్తులు స్టేషన్ ఆవరణలోనే దాడి చేశారని బోనకల్ గ్రామానికి చెందిన




బూదాల మనోజ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఉమ్మినేని రమేష్, చింతకానికి చెందిన లగడపాటి సాయి అనే ఇద్దరు నిందుతులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేశారని పెర్కొన్నారు. ఈ నేపథ్యంలో శుక్రవారం చింతకాని పోలీసులు నిందుతులను అరెస్ట్ చేశారని వివరించారు. ఈవిషయమై ఏలాంటి ఆరోపణలకు తావు లేకుండా పూర్తి నిష్పక్షపాతంగా విచారణ కొనసాగుతుందని అన్నారు. చట్టాన్ని చేతుల్లోకి తీసుకొని ఇలాంటి అనైతిక కార్యకలాపాలకు,చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడే ఎంతటి వారినైనా ఉపేక్షించబోమని,.. చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఏసీపీ హెచ్చరించారు

## నిజమైన ప్రేమ జీవితకాలం ఉంటుంది...

**- ప్రేమికులకు మనోధైర్యం ఉండాలి**
**- నేడు ప్రేమకుల దినోత్సవం**

మధిర ఫిబ్రవరి 14 నిజం చెపుతాంరెండక్షరాల పదం ప్రేమ! రెండు హృదయాల స్పందన ప్రేమ! రెండు మనసుల్లో చెరిగిపోని మధుర జ్ఞాపకం ప్రేమ! నీకు నేనున్నానని, తోడుగా నిలిచేది ప్రేమ! కష్టాల్లోనూ, సుఖాల్లో, వెన్నంటి ఉండేది ప్రేమ! అలాంటి స్వచ్ఛమైన ప్రేమ పొందేందుకు రెండు హృదయాలు ఎప్పుడూ పరితపిస్తుంటారు. అటువంటి స్వచ్ఛమైన ప్రేమ ఉన్నవారు పెళ్లయిన తర్వాత ఒకరి అభిప్రాయాలు ఒకరు గౌరవించుకుంటూ ముందుకు వెళితే వారి జీవితాలు ఎంతో మధురంగా ఉంటాయి. నిజమైన ప్రేమ కలకాలం ఉంటుందని, అనేక మంది ప్రముఖుల తో పాటు ప్రేమ వివాహాలు చేసుకొని పిల్లాపాపలతో సుఖసంతోషాలతో జీవిస్తున్న వారు వేలంటైన్స్ డే సందర్భంగా పలువురు ప్రేమికులు తమ అనుభవాలను నేటి తరాలకు తెలిపారు. ప్రేమ ప్రేమికులను గమ్మత్తయిన మత్తులో ముంచెత్తుతూ, ఆశల పల్లకిలో, విహరింప చేస్తుందని, కొందరు చెప్పగా, ప్రేమ ఊబి లాంటిదని, అందులో చిక్కుకున్నవారు బయట పడటం కష్టమని, మరి కొంతమంది చెబుతున్నారు. ప్రేమ అనేది అద్భుతమైన అపూర్వమైన భావన. ఇది కులమతాలకు, ధనిక, పేద, వర్ణ, వయస్సు తారతమ్యాలకు, భాషా ప్రాంతాలకు, సంస్కృతి సాంప్రదాయాలకు, అతీతమైనదని, ఇంకొందరు చెబుతున్నారు. ప్రేమికులకు కావాల్సింది అందం, ఆకర్షణ కాదు మనోధైర్యం ఎంతో ముఖ్యమని పలువురు మేధావులు చెబుతున్నారు. కానీ ప్రస్తుతం ప్రేమ పేరుతో యువత అమ్మాయిలకు ఇష్టం లేకపోయినా, ప్రేమను నిరాకరించినా, అమ్మాయిలపై యాసిడ్ దాడి, లైంగిక దాడి, హత్యలు చేయటం, లేదా ఆత్మహత్యలు చేసుకోవడం లాంటి ఉన్మాద చర్యలు జరుగుతున్నాయి. తల్లిదండ్రులకు ఇష్టం లేని పెళ్లి చేసుకున్న జంటలను పరువు హత్యలు చేస్తున్న సంఘటనలు కూడా జరుగుతున్నాయి. మానసిక పరిపక్వత కలిగిన ప్రేమ గెలిచినా, ఓడినా, మధురంగా, మరపురానిదిగా ఉంటుందని, వారు జీవితం కచ్చితంగా భవిష్యత్ తరాలకు ఆదర్శంగా నిలుస్తుంది. నిజమైన ప్రేమికులందరికి లోకల్ స్పాట్ వాలెంటైన్స్ డే శుభాకాంక్షలు.




## శాంతి భద్రతలను కాపాడటంలో.. సిఆర్పిఎఫ్ ముందుంటుంది..

**- సిఆర్పిఎఫ్ 151 బెటాలియన్ కమాండెంట్.. రాజీవ్ కుమార్**

చర్ల ఫిబ్రవరి 14 (నిజం న్యూస్ ) శాంతిభద్రతలను కాపాడడంలో సిఆర్పిఎఫ్ ఎల్లప్పుడూ ముందుంటుందని సిఆర్పిఎఫ్ 151 బెటాలియన్ కమాండెంట్ రాజీవ్ కుమార్ అన్నారు సివిక్ యాక్షన్ ప్రోగ్రాం చత్తీష్ గఢ్ లోని కౌర గట్ట గ్రామంలో శుక్రవారం నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామస్తులకు వంట పాత్రలు పాఠశాలలకు వెళ్లే పిల్లలకు స్టేషనరీ వస్తువులు స్కూలు బ్యాగులు వాటర్ ట్యాంకులు స్కూలు యూనిఫామ్ దుస్తులు. చీరలు. గిన్నెలు. చెప్పులు. వ్యవసాయ పనిముట్లను పంపిణీ చేశారు ఈ సందర్భంగా సిఆర్పిఎఫ్ 1051 బెటాలియన్ కమాండెంట్ రాజీవ్ కుమార్ మాట్లాడుతూ సామాజిక ఆర్థిక పరిస్థితి ని మార్చడానికి సి ఆర్ పి ఎఫ్ ముందుంటుందన్నారు స్థానిక గ్రామస్తులతో సంభాషించిన తర్వాత 20 రోజుల్లో 1501 బెటాలియన్ సిఆర్పిఎఫ్ రెండవ కార్యక్రమం చేయడం జరిగిందని తెలిపారు పౌర కార్య చరణ కార్యక్రమం ప్రారంభించడం మనం సేవ చేసే రచించే ప్రజలకు సంక్షేమం పట్ల మన నిబద్ధతకు ప్రతిబింబమని రాజీవ్



కుమార్ అన్నారు శాంతి కోసం మెరుగైన వాతావరణం సృష్టించడం జాతీయ ఐక్యతను ప్రోత్సహించడం పై దృష్టి పెడుతుందని సాధారణ పౌరుల సహకారం మద్దతు ద్వారా పరిసర ప్రాంతాల్లో రోడ్లు విద్యుత్తు స్వచ్ఛమైన త్రాగునీరు వంటి ప్రాథమిక సౌకర్యాలను అందించడం వంటి అంశాలపై మేము సానుకూలంగా పనిచేస్తామని విశ్వసిస్తున్నామన్నారు.




సిఆర్పిఎఫ్ దేశాన్ని రక్షించడమే కాకుండా దక్షిణ బస్తాలు సమాజాల అభివృద్ధి ఉత్తరణలో చురుకైన పాత్ర పోషిస్తూ హృదయాలను మనుషులను గెలుచుకోవడంలో తమ పాత్ర ను బలోపేతం చేస్తుందని గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో సిఆర్పిఎఫ్ అధికారులు జవాన్లు గ్రామ సర్పంచ్ గ్రామస్తులు పాల్గొన్నారు

## పుల్వామా దాడిలో అమరులైన వీర జవానులకు ఘనంగా నివాళులు

భద్రాచలం ఫిబ్రవరి 14 (నిజం చెబుతాం న్యూస్ )ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలంలోని పాత ఎల్ఐసి ఆఫీసు ఎదురుగా ఉన్నటువంటి ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ డివిజన్కార్యాలయంలో శుక్రవారం1402.2025 న.2019 ఫిబ్రవరి 14న జమ్మూ శ్రీనగర్ జాతీయ రహదారిలో భారతీయ సైనికులను తీసుకువెళ్తున్న వాహనాల కాన్వాయ్ మీద లేథి పురా(అవంతిపురం సమీపంలో) కారుతో ఆత్మహుతి దాడి జరిగింది.ఈ దాడి కారణంగా 40 మంది (సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ ) సి ఆర్ పి ఎఫ్ సైనికులు మరణించిన రోజుఈ రోజు కావున శుక్రవారంఆల్ పెన్షనర్స్ కార్యాలయంలో రిటైర్డ్ ఏఎస్ఐ బైరు నరసింహారావు ఆధ్వర్యంలో జాతీయ పతాకానికి సెల్యూట్ చేసి అమరులకు ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు బందు వెంకటేశ్వరరావు ప్రధాన కార్యదర్శి కె ఎస్ ఎల్ వి ప్రసాద్. నాయకులు సుబ్బయ్య చౌదరి. నాళం సత్యనారాయణ. విష్ణు మొలకల సుబ్రహ్మణ్యం. ఎస్ రాజబాబు. మురళీకృష్ణ. బందు నరసింహారావు. దాసు. ఐలయ్య. రాంబాబు. పంపన సత్యనారాయణ. పరిటాల సుబ్బారావు. బి రాజు. తదితరులు పాల్గొన్నారు.



# సఖి జాతీయ మహిళా మండలి ఆధ్వర్యంలో జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

### - నేషనల్ ఫౌండర్ అండ్ చైర్మన్ నరాల సత్యనారాయణ



భద్రాచలం ఫిబ్రవరి 14 ( నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:సఖి జాతీయ మహిళా మండలి ఆధ్వర్యంలో శ్రీమతి సరోజినీ నాయుడు జయంతి సందర్భంగా జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు జరపడం జరిగిందిసోదరీమణులు బాధలను కష్టాలను,నష్టాలను ఎదుర్కొని సరోజినీ నాయుడును స్ఫూర్తిగా తీసుకొని ముందుకు పోవాలని సఖి జాతీయ మహిళా మండలి నేషనల్ ఫౌండర్ అండ్ చైర్మన్ నరాల సత్యనారాయణ సూచించారు సృష్టికి ఆధారం స్త్రీ, మానవ మానవ మనుగడకు ఆధారం స్త్రీ, స్త్రీ లేనిదే సృష్టి లేదు. స్త్రీ లేనిదే కుటుంబం లేదు. స్త్రీ లేనిదే గమనం లేదు. స్త్రీ లేనిదే గమ్యం లేదు. స్త్రీ లేనిదే జీవితం లేదు. అటువంటి స్త్రీలను మాతృమూర్తులను సఖీ జాతీయ మహిళా మండలి సగౌరవంగా గౌరవిస్తూ వారికి పాదాభివందనం చేస్తుంది అని పౌడరన్ చైర్మన్ నరాల సత్యనారాయణ తెలియజేశారు సఖి జాతీయ మహిళా మండలి ఆధ్వర్యంలో జాతీయ మహిళా దినోత్సవంజరిపినసోదరీమణులందరికీహృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాము కొత్తగూడెం,భద్రాచలం,మణుగూరుఖమ్మం, హైదరాబాద్ జిల్లాలలో సఖీ జాతీయ మహిళా మండలి తరపున జాతీయ మహిళా దినోత్సవ సంబరాలను సఖీ జాతీయ మహిళా మండలి సోదరీమణులు ఘనంగా నిర్వహించడం జరిగినది.

# దళిత అధికారులను టార్గెట్ చేస్తే ఊరుకునేది లేదు

### - ఎమ్మార్పీఎస్ కు పోరాటాలు కొత్త ఏమి కాదు
### - పేరుకే అధికారులు ఆర్థికంగా అత్యధిక వెనకబడిన వారు మా దళిత ఉద్యోగస్తులు

ఫిబ్రవరి 14 నిజం చెపుతాం న్యూస్ వైరా ప్రతినిధి వైరా నియోజకవర్గ పరిధిలోని జూలూరుపాడు మండలంలో ముఖ్య సమావేశంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు దిబ్బెందుల సాయికుమార్ మాట్లాడుతూమండలంలో మా దళిత అధికారులను టార్గెట్ చేస్తున్నారు కొందరు వ్యక్తులు ప్రవేట్ వ్యక్తులతో బురద చల్లాలని ప్రయత్నం చేస్తున్నారు ఆధిపత్యం కలిగిన వ్యక్తులు ఎవరైనా సహించేది లేదని ఆయన అన్నారు మండల పరిధిలో దళితులు ప్రభుత్వ ఉద్యోగులుగా చేయొద్దు అన్నట్లుగా వారిపై అనేక రకమైన ఒత్తిళ్లు తీసుకువస్తూ వారిని తీవ్రమైన మానసిక వేదనకు గురిచేస్తున్నారు ఇలానే జరుగుతూ ఉంటే చూస్తూ మా దళిత ఉద్యోగస్తులు వదిలేయచ్చేమో కానీ దళిత నాయకులుగా మేము వదిలే ప్రసక్తి లేదని వారు అన్నారు తెలంగాణ రాష్ట్రం వ్యాప్తంగా వెనకబడిన వర్గాలు ఏవైనా ఉన్నాయి అంటే అది దళిత సామాజిక వర్గమే వెనకబడి ఉందని పేరుకే ఆఫీసర్ ఆర్థికంగా వెనకబడి ఉన్నటువంటి వారు మాదళిత ఆఫీసర్లు వారిని మండల పరిధిలో ఎక్కడ చూసినా కొందరు వ్యక్తులు టార్గెట్ చేస్తూ వస్తున్నారు ఇప్పటికైనా దళిత ఉద్యోగస్తులపై టార్గెట్లు ఒత్తిళ్లు మానుకోకపోతే ఎమ్మార్పీఎస్ తరపున మండల వ్యాప్తంగా ఉద్యమం తప్పదని ఆయన హెచ్చరించారు

# పవర్ పాయింట్ ప్రజెంటేషన్ కార్యక్రమం కు హాజరైన భద్రాచలం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు



భద్రాచలం ఫిబ్రవరి 14 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:గాంధీభవన్, ప్రకాశం హాల్లో తెలంగాణప్రభుత్వంచేపట్టినటువంటి బీసీ కులగనన,ఎస్సీ వర్గీకరణ వంటి ముఖ్య విషయాలపై టిపిసిసి అధ్యక్షులుమహేష్ కుమార్ గౌడ్ఆధ్వర్యంలో జరుగుతున్నటువంటి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ కార్యక్రమం కుముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి,ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, టీపీసీసీ అధికార ప్రతినిధులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంకు టిపిసిసి ఆదేశాల మేరకు భద్రాచలం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సరెళ్ళ నరేష్,బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బలుసు నాగ సతీష్,భద్రాచలం మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యదర్శి దొడ్డిపట్ల కోటేష్, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు రెడ్డి బత్తుల కృష్ణారెడ్డి,హాజరు కావడం జరిగింది.

# పల్వామా దాడిలో అమరులైన సైనికులకు...ఘన నివాళులు.. గురుదేవ్ విద్యాలయం




చర్ల ఫిబ్రవరి 14 (నిజంన్యూస్) 2019 ఫిబ్రవరి 14వ తేదీన పల్వామా దాడిలో అమరులైన సైనికుల త్యాగాలను ఎప్పటికీ మరువలేనివని గురుదేవ్ విద్యాలయం ఉపాధ్యాయులు పేర్కొన్నారు ముందుగా సైనికుల చిత్రపటానికి పూలమాలతో ఘన నివాళులు అర్పించారు అనంతరం వారు మాట్లాడుతూ దేశం కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడి పల్వామా దాడిలో ప్రాణాలు కోల్పోయిన సైనికుల త్యాగాలను ఎప్పటికీ మర్చిపోలేము అని అన్నారు. ఈ కార్యక్రమంలో గురుదేవ్ విద్యాలయం ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# మిర్చిని మార్క్ఫెడ్ ద్వారా కొనుగోలు చేయాలి

### - రైతులకు గిట్టుబాటు ధర కోసం
### ఖమ్మంలో మిర్చి బోర్డు ఏర్పాటు చేయాలి

ఫిబ్రవరి 14 నిజం చెపుతాం న్యూస్ వైరా ప్రతినిధి వైరా నియోజకవర్గ పరిధిలోని జూలూరుపాడు మండలంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది ఆ సమావేశంలో మండల కార్యదర్శి యాసా నరేష్ మాట్లాడుతూ మిర్చి ధరలు పెంచాల్సిందేమార్క్ఫెడ్,నాఫెడ్ ద్వారా కొనుగోళు జరపాలి గిట్టుబాటు ధర కోసం మిర్చి బోర్డు ఏర్పాటు చేయాలిక్వింటాకు రూ 25వేల పైన చెల్లించాలని డిమాండ్లేనిపక్షంలో ఆందోళనలు తీవ్రతరం చేస్తామని హెచ్చరిచారు మిర్చి ధరల క్షీణతపై రైతాంగం ఆందోళన వ్యక్తం చేస్తోందని సీపీఐ(ఎం) జూలూరుపాడు మండల కార్యదర్శి యాస నరేష్ అన్నారు తెగుళ్ల తీవ్రత, గణనీయంగా పెరిగిన పెట్టుబడుల నేపథ్యంలో క్వింటాకు కనీసం రూ.25వేలు చెల్లిస్తేనే రైతులకు కొంతమేరకైనా గిట్టుబాటు అవుతుందన్నారు గతేడాది ఇదే సమయంలో క్వింటాల్ రూ 23వేలు ధర ఉందని గుర్తు చేశారు ఈ విషయంలో కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు చొరవ చూపి మార్క్ఫెడ్,నాఫెడ్ ద్వారా కొనుగోళ్లు జరపాలనిడిమాండ్ చేశారు లేనిపక్షంలో సీపీఐ(ఎం)పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు జూలూరుపాడు లోని సిపిఎం కార్యాలయం లో ముఖ్య కార్యకర్తల తో మాట్లాడుతూ ఖమ్మం మార్కెట్కు లక్షల బస్తాలకు పైగా మిర్చి అమ్మకానికి వచ్చిందన్నారు జెండా పాట రూ 14వేలకు పైగా పలికినా అధిక భాగం మిర్చిని క్వింటాల్ రూ 13వేలలోపు ధరకే కొనుగోలు చేశారని తెలిపారు పంట తెగుళ్ల బారిన పడటంతో నాణ్యత లేదనే పేరుతో క్వింటా రూ6-8వేలకే కొనుగోలు చేస్తున్నారని వివరించారు పెట్టుబడులు కూడా పూడే పరిస్థితి లేక రైతులు ఆందోళన చెందుతున్నారని,జిల్లాలో ఇటీవల ముగ్గురు రైతులు ఆత్మహత్య చేసుకున్నారన్నారు మిర్చి బోర్డు ఏర్పాటుకు కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు ముందుకొచ్చి మార్క్ఫెడ్, నాఫెడ్ ద్వారా కొనుగోళ్లు చేస్తే రైతుకు గిట్టుబాటు ధర లభిస్తుందని,ప్రయివేటు వ్యాపారులు సైతం మంచి రేటు పెడతారని చెప్పారు రైతులు తిరుగుబాటు చేస్తే తప్ప ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదన్నారు గతంలో రైతులు ఆందోళనలతో మార్క్ఫెడ్, నాఫెడ్ ద్వారా ఖమ్మం మార్కెట్లో మిర్చి కొనుగోళ్లు జరిపిన సందర్భాలు ఉన్నాయన్నారు సుగంధ ద్రవ్యాల జాబితాలో ఉన్న మిర్చి బోర్డు ప్రస్తుతం కేరళలో ఉందని,మద్దతు ధర కోసం దానిని ఏపీ,తెలంగాణ సరిహద్దులో ఉన్న ఖమ్మంలో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు లేని పక్షం లో మిర్చి రైతులతో సమావేశాలు నిర్వహించి ఆందోళనలకు సమాయత్తం చేస్తామన్నారు మిర్చి ధరలపై



ఆధ్వర్యంలో కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అన్ని పంటలకు బోనస్ ఇవ్వాలని ఇప్పటికే వరికి అది కూడా సన్నాలకు మాత్రమే ఇస్తున్న బోనస్ను కూడా సకాలంలో చెల్లించాలని కోరారు వరితో పాటు మిగిలిన ఆహార పంటలన్నింటికీ బోనస్ చెల్లించాలని డిమాండ్ చేశరు ఈ కార్యక్రమం లో సిపిఎం నాయకులు వల్లమల్ల చందర్ రావు గార్లపాటి వెంకటి, గడిదేశీ కనక రత్నం,అనగంటి సత్యనారాయణ బోడ అభిమిత్ర పెరుమాళ్ళ పవన్ తదితరులు పాల్గొన్నారు.

# జూలూరుపాడు మండలం వెలుగు ఉద్యోగుల బాధ్యతారాహిత్యం

### - డ్వాక్రా గ్రూపు మహిళల పొదుపును లక్షలు కాజేసిన ఒక వ్యక్తి
### విచారణ పేరుతో కాలయాపన

ఫిబ్రవరి 14 నిజం చెపుతాం న్యూస్ వైరా ప్రతినిధి నియోజకవర్గ పరిధిలోని జూలూరుపాడు ఇందిరా క్రాంతి పథకం (ఐకెపి)వెలుగు మండల శాఖ నిర్లక్ష్యండ్వాక్రా మహిళల పొదుపు డబ్బులు,బ్యాంకులో కట్టాల్సిన అప్పు డబ్బులు మొత్తం కలిపి లక్షల్లో ఓ వ్యక్తి కాజేస్తున్నా మూడేళ్లపాటు, చూసీ చూడనట్లు వ్యవహరించిన వెలుగు ఉద్యోగులు వెలుగు ఉద్యోగుల బాధ్యత రాహిత్యమే డ్వాక్రా మహిళలు నష్టపోవడానికి కారణం ఆరు నెలల క్రితం స్వాహా ఉదంతం వెలుగులోకి వచ్చినా కానీ సంబంధితశాఖ జిల్లా అధికారులు ఇప్పటివరకు కనీస చర్యలు చేపట్టలేదనే విమర్శలు ఉన్నాయి బాధ్యతారహిత్యంగా వ్యవహరించిన వెలుగు ఉద్యోగులను కాపాడేందుకే విచారణ పక్కన పెట్టారనే ఆరోపణలు ఉన్నాయిమరోవైపు తీసుకున్న రుణాలను తిరిగి చెల్లించాలని డ్వాక్రా మహిళలకు నోటీసులు ఇచ్చి ఒత్తిడి చేస్తున్న బ్యాంక్ అధికారులు "కంచె చేనును మేసింది" అనే సామెతను జూలూరుపాడు (ఐకెపి) నిజం చేసింది గత మూడు సంవత్సరాల క్రితం కాకర్ల గ్రామంలో కూడా ఓ నాయకుడి తనయుడు జూలూరుపాడు మండలం లో ఆన్లైన్ సర్వీస్ నిర్వహిస్తూ డ్వాక్రా మహిళల నుంచి ప్రతి నెల డబ్బులు బ్యాంకులో డబ్బు చెల్లిస్తామని మాయ మాటలు పలికి మహిళలను నమ్మించి అటు బ్యాంకును ఇటు డ్వాక్రా మహిళలను బురిడీ కొట్టించిన ఉదాంతం మండలంలో జరిగింది ఇలా ఈ డ్వాక్రా మహిళలను ఎన్నాళ్లు మోసం చేస్తారు ఆ జరిగిన ఉదాంతమంతా మహిళలకు తెలియడంతో గ్రూప్ సభ్యులందరూ వెళ్లి బ్యాంకులో స్టేట్మెంట్ తీసుకోగా కట్టలేదని తెలిసిన తర్వాత నాయకుడు బ్యాంకు మేనేజర్ తో భేరసారాలాడి తిరిగి వాడుకున్న డబ్బులు బ్యాంకులో జమ చేయడం జరిగింది అదే నాయకుడు టీవీ ఛానల్లో పెట్టుబడులు పెడితే లాభాలు బాగా వస్తాయని అమాయక రైతులను కూలీలను నమ్మించి పెట్టుబడులు పెట్టించి ఐదు సంవత్సరాల తర్వాత మేము ఇచ్చిన రసీదులు తిరిగి ఇస్తే మీ డబ్బులు ఇప్పిస్తానని చెప్పి ఇచ్చిన రసీదులు తిరిగి తీసుకొని ఏ ఒక్కరికి కూడా తిరిగి రూపాయి కూడా ఇవ్వలేదు ఇలాంటి నాయకులు ఈ గ్రామాల్లోనే ఉన్నారు వీరి మోసాలు ఒక్కొక్కటిగా చెప్పుకుంటూ పోతే ఎన్నో ఉన్నాయి వీరు ప్రజల్లో తిరుగుతూ పెద్దరికం చేయడానికి సిగ్గు శరం అనేది లేనేలేదు.

# ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టి యు సి ఐ)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రథమ మహాసభను జయప్రదం చేయండి

ఫిబ్రవరి 14 నిజం చెపుతాం న్యూస్ వైరా ప్రతినిధి వైరా నియోజకవర్గ పరిధిలోని జూలూరుపాడు మండలంలో హమాలి వర్కర్ల సమావేశంలో మాట్లాడుతూ 16న కొత్తగూడెం పట్టణం లో ఉర్దూ ఘర్ నందు జరుగుతున్న ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా టి యు సి ఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రథమ మహాసభ ను జయప్రదం చేయాలని టి యు సి ఐ జిల్లా సహాయ కార్యదర్శి ఏదులాపురం గోపాలరావు పిలుపునిచ్చారు శుక్రవారం జూలూరుపాడు మార్కెట్ యార్డ్ లో హమాలీలను,వెంగన్న పాలెం గ్రామపంచాయతీ వర్కర్లను కలిసి ప్రచారం నిర్వహించారు అనంతరం గోపాలరావు హమాలీలకు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు జూలూరుపాడు వ్యవసాయ మార్కెట్ పై కోట్ల రూపాయల ఆదాయం వస్తున్నప్పటికీ, ప్రభుత్వం సౌకర్యాలు కల్పించడంలో విఫలమైందని ఆరోపించారు జూలూరుపాడు ఉప మార్కెట్ యార్డును తక్షణమే శాశ్వత వ్యవసాయ మార్కెట్ గా ఏర్పాటు చేసి కార్మికులకు సౌకర్యాలు కల్పించాలని గోపాలరావు డిమాండ్ చేశారుమార్కెట్కు కేటాయించిన స్థలంలో శాశ్వత నిర్మాణాలను తక్షణమే నిర్మించాలని ఆయన కోరారు గ్రామపంచాయతీ కార్మికులు చాలీచాలని వేతనాలతో ఇబ్బందులు పడుతున్నారని గోపాలరావు ఆవేదన వ్యక్తం చేశారు పంచాయతీ కార్మికులకు నష్టంగా ఉన్న జీవో నెంబర్ 51ని సవరించాలని గోపాలరావు కోరారు మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని గోపాలరావు డిమాండ్ చేశారు మహాసభలలో కార్మికుల ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి ఉద్యమ కార్యచరణను రూపొందించునట్లు గోపాలరావు తెలిపారుఈ మహాసభలలో ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య ప్రారంభ ఉపన్యాసం చేస్తారని,టి యు సి ఐ తెలంగాణా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూర్యం,రాష్ట్ర సహాయ కార్యదర్శి రామయ్య, సిపిఐఎంఎల్ మాస్లైన్,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి.ముద్దా భిక్షం తదితరులు ప్రసంగిస్తారని తెలిపారు గత ఉద్యమాన్ని సమీక్షించుకొని భవిష్యత్తు పోరాట రూపాలను కర్తవ్యాలను నిర్దేశించేందుకు మహాసభలో చర్చించనున్నట్లు ఆయన తెలిపారుఈ కార్యక్రమంలో



గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా కోశాధికారి బానోత్ ధనవంతరావు, తంబర్ల లక్ష్మి, సోడె నరసింహారావు,బూరం నరసరావు,దొడ్డ ఉదయ్ కుమార్,కాలం ప్రశాంత్,తాటి నవీన్,కల్తీ సాయి,దబ్బా వెంకన్న బొప్పిరెడ్డి వంశీ, శ్రీనివాసరావు కాసిం,సునీత, గురవమ్మ తదితరులు పాల్గొన్నారు,తదితరులు పాల్గొన్నారు.

# మలబార్ గోల్డ్ ఎండ్ డైమండ్ ప్రీమియర్ లీగ్ విజేతగా మలబార్ చందానగర్ బ్రాంచ్...

శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 14 ( నిజం చెపుతాం ) : – మలబార్ గోల్డ్ ఎండ్ డైమండ్ ప్రీమియర్ లీగ్ 24 – 25 అందులో భాగంగా తెలంగాణలో ఉన్న 23 బ్రాంచ్ లు పాల్గొనగా,మొదట గ్రూప్లో లీగ్ విజేతగా నిలిచారు,అనంతరం సెమీఫైనల్ మరియు ఫైనల్ విజేతగా మలబార్ గోల్డ్ ఎండ్ డైమండ్ చందానగర్ బ్రాంచ్ నిలిచారు.విజేతలకు మలబార్ గోల్డ్ ఎండ్ డైమండ్ రిటైల్ ఇండియా హెడ్ సిరాజ్,తెలంగాణ రీజినల్ జోనల్ హైడ్ శరీజ్ చేతుల మీదుగా చందానగర్ స్టోర్ హెడ్ దీపక్ కుమార్ కు ట్రోఫీని అందించారు.రిటైల్ పానహైడ్ సిరాజ్ మాట్లాడుతూ, ఇలా ప్రతి సంవత్సరం మన మలబార్ ప్రీమియర్ లీగ్ జరగడం సంతోషంగా ఉందని తెలిపారు, అలానే మలబార్ ప్రీమియర్ లింక్ విజేతలుగా గెలిచిన చందానగర్ బ్రాంచ్ అందరికీ అభినందనలు తెలియజేశారు.అలానే రీజనల్ జోనల్ హెడ్ శరీజ్ మాట్లాడుతూ,ఇలానే ప్రతి సంవత్సరం మలబార్ ప్రీమియర్ లీగ్ కొనసాగుతుంది అలానే ప్రతిభ ఉన్న ప్రతి ఒక్కరూ నెక్స్ట్ వచ్చే ప్రీమియర్ లీగ్ లో పాల్గొనాలని తెలిపారు.మలబార్ గోల్డ్ ఎండ్ డైమండ్ చందానగర్ స్టోర్ హెడ్ అయిన దీపక్ కుమార్ కి అభినందనలు తెలిపారు.




# మందకృష్ణ కి తెలంగాణ రాష్ట్ర బేడ బుడగ జంగం జనసంఘం సమస్యల పరిష్కారం కోసం వినతి..

శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 14 ( నిజం చెపుతాం ) : – ఈ నెల 13 వ తేదీ గురువారం రోజున మందకృష్ణ మాదిగ తో తెలంగాణ రాష్ట్ర బేడ బుడగ జంగం జన సంఘం ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేసి ఆయనను శాలువ తో సత్కారం చేసారు. అనంతరం ఆయన తో జరిగిన భేటీ లో మంద కృష్ణ కి వివరిస్తూ గత 4వ తేదీన కుల వర్గీకరణ విషయంలో మా బేడ బుడగ జంగం కులాన్ని ఏ గ్రూపులో చేర్చినందుకు సంతోషిస్తున్నాం. కానీ 1% శాతం ఇచ్చినందున బాధాకరం కాని మాకు 3 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని సవివరంగా వివరించడం జరిగింది. 2011 జనాభా దామాషా ప్రకారం వర్గీకరణ చేస్తేమా కు నష్టం జరుగుతుందని 2024 కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కుల గణన ద్వారా వర్గీకరణ చేపట్టితే సంచార జాతుల కి మేలు కలుగుతుంది అని సి. ఎం రేవంత్ రెడ్డికి ఈ సందర్భంగా పత్రికా ముఖంగా విజ్ఞప్తి చేశారు. కొన్ని కులాలను సంచరజాతులుగా గుర్తించినారు. కానీ విద్య పరంగా ఉద్యోగపరంగా ముందున్న మన్నె, పంబాల ,కులాన్ని ఇందులో చేర్చినారు. వీరిని గ్రూపు ఒకటిలో నుండి తీసివేయాలని వారినీ గ్రూపు(3)లో చేర్చి మాకు న్యాయం చేయాలని,స%శీ%చార జాతులైన కులాలను ఏ గ్రూపులో చేర్చగలరని మనవిమాకు 3% శాతం రిజర్వేషన్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరడమైనది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు సిరిపాటి వేణు, ప్రచార కార్యదర్శి వానరాశి గిర్ని వెంకటి, జనరల్ సెక్రటరీ పత్తి భాష శివ, సికింద్రాబాద్ జిల్లా అధ్యక్షులు పస్తం దేవుడు కుమార్, కప్పెర జంగయ్య, పత్తి మహేష్, పత్తి రవి,



రేవల్లే రాంబాబు, కడమంచి భాస్కర్,కొండపల్లి సమ్మయ్య, లు పాల్గొనడం జరిగినది.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

**- గ్రామ నాయకుల ద్వారా అందజేత..**



మాడ్గుల ఫిబ్రవరి 14 (నిజం చెపుతాం) : మండల పరిధిలోని పలుగుతండ గ్రామపంచాయతీలోని పడమటి తండాకు చెందిన జటావత్ హెూబిల్యా అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్,మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ తన ట్రస్టు ద్వారా మృతుని భార్య కు మూడు వేల రూపాయలు అదేవిధంగా పిఎసిఎస్ డైరెక్టర్ కల్లు రాజ వర్ధన్ రెడ్డి తన వంతుగా మరో మూడు వేల రూపాయలు గ్రామ నాయకులు శర్మ,లాలు, వెంకటరామ్ లతో బాధిత కుటుంబానికి అందజేసినట్లు ఆయన తెలిపారు.

## విక్టరీ వెంకటేష్ ఫాన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 14 ( నిజం చెపుతాం ) : - భ్రమరాంబ థియేటర్ లో అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న సినిమా హీరో విక్టరీ వెంకటేష్ అభిమానులు. శేరిలింగంపల్లి హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని భ్రమరాంబ థియేటర్ లో విక్టరీ వెంకటేష్ సినిమా సూపర్ డూపర్ హిట్ అవడంతో విక్టరీ వెంకటేష్ ఫాన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, విక్టరీ వెంకటేష్ కి మా అసోసియేషన్ సభ్యులము అందరము వీర అభిమానులము, విక్టరీ వెంకటేష్ సినిమా సూపర్ డూపర్ హిట్ అవ్వడం చాలా ఆనందంగా ఉంది మా అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం మా అందరికీ ఎంతో సంతోషంగా ఉంది అలాగే విక్టరీ వెంకటేష్ మరి ఎన్నో సినిమాలు తీసి అభిమానులకు అందించాలని కోరుకుంటూ అలాగే విక్టరీ వెంకటేష్ సినిమాలు ఫ్యామిలీ పరంగా చాలా బాగా ఉంటాయని ప్రతి ఒక్క ఫ్యామిలీస్ కీ విక్టరీ వెంకటేష్ సినిమాలుచాలా బాగా ఇష్టపడతారని మరి ఎన్నో సినిమాలు మంచి మంచి కథనాలతో మూవీస్ చేయాలని కోరుకుంటున్నాను అని తెలుపుతూ అలాగే ఒక్క సినిమా చూడడానికి థియేటర్ లో 2 గంటల 30 నిమిషాలు మాత్రమే పడుతుంది ఆ సమయంలో ఆ సినిమా చూస్తూ మనం ఎంతో ఆనందిస్తూ నవ్వుతూ సంతోషంగా చూస్తు ఆస్వాదిస్తూ సినిమా చూస్తున్నంత సేపు మనకు ఏమి గుర్తుకు రావు ఎందుకు అంటే ఆ సినిమా అనేటువంటిది కథనాలు అలా ఉంటాయి కామెడీ ఫైటింగ్స్ పాటలు స్టోరీ అంతగా ఆసక్తి కరంగా ప్రేక్షకులు ఆనందంతో ఎంజాయ్ చేస్తారు. దానికి కారణం సినిమా అంత అభివృద్ధి చెందిందంటే దానికి కారణం ఆ సినిమా వెనకాల వాళ్ళ యొక్క శ్రమతో పట్టుదలతో శ్రమించి కష్టపడితేనే మనకు ఇలాంటి అద్భుతమైన ఒక సినిమా మన ముందు ఉంటుంది కాబట్టి ఇలాంటి సినిమాలు తీసిన వాళ్లకు నా యొక్క కృతజ్ఞతలు నాయక నమస్కారాలు సినిమా తీయడానికి 1 సంవత్సరం నుండి రెండు సంవత్సరాలు కూడా పని చేయాల్సి ఉంటుంది మనము సినిమా ఫీల్డ్ లో పనిచేసే ప్రతి ఒక్కరికి ప్రోత్సహిస్తూ ఉంటేనే భవిష్యత్తులో మనకు మంచి సినిమాలు మన ముందు ఉంచుతారు కాబట్టి వాళ్లకు గుర్తింపు సినిమాను చూసి ప్రేక్షకులు ఇవ్వాలి ఈ యొక్క సినిమా ఇంత



పెద్ద ఎత్తున విజయవంతం చేసిన ప్రతి ప్రేక్షకులకు కృతజ్ఞతలు అని అన్నారు ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ రెడ్డి, వీరేష్, శివాజీ, మల్లేష్, ప్రసాద్ రెడ్డి, రాజు, రామకృష్ణ, రమేష్ కుమార్, ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ను కలిసిన ఎస్సీ సెల్ నాయకులు



మాడ్గుల ఫిబ్రవరి14 (నిజం చెపుతాం): ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగారి గారి ప్రీతంను హైదరాబాదులోని ఆయన చాంబర్ లో రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు పండి పెంటయ్య, మాడ్గుల మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు స్వామి బిక్కయ్య ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించి బోకే అందజేసి శుభాకాంక్షలు తెలిపినట్టు మాడ్గుల మండల రేవంత్ మిత్రమండలి అధ్యక్షుడు జింకల భాస్కర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కడ్తాల్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు పోతుగంటి అశోక్,యాచారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మస్కు నరసింహ,ఏర్పుల మల్లికార్జున్,ఏర్పుల రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డిపై బీఆర్ఎస్ అసత్య ప్రచారాలు మానుకోవాలి

**- కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా నాయకులు దాసరి శ్రీను**

తుంగతుర్తి ఫిబ్రవరి 14 నిజం చెపుతాంభువనగిరి పార్లమెంటు సభ్యుడు చామల కిరణ్ కుమార్ రెడ్డి పార్లమెంటు వేదికగా తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని కేంద్రాన్ని నిలదీయడం, ప్రజా సమస్యలను బలంగా మాట్లాడని చూస్తూ ఓర్వలేని బిఆర్ఎస్ నాయకులు విమర్శించడం సిగ్గుచేటని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా నాయకుడు దాసరి శ్రీను ఆగ్రహం వ్యక్తం చేశారు.కేంద్ర ప్రభుత్వ వైఖరిని ప్రశ్నిస్తూ, రాష్ట్ర హక్కుల కోసం పోరాడుతూ, ప్రజా ప్రయోజనాలను కాపాడటంలో ముందుండే నాయకుడిగా ఆయన ప్రజల విశ్వాసాన్ని పొందారు. అయితే, ఆయన ప్రజాదరణను చూసి ఓర్వలేక, బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా వేదికగా తప్పుడు ప్రచారం చేస్తూ, ఆయన మంచితనాన్ని ప్రజల్లో నుండి దూరం చేయడానికి ప్రయత్నిస్తోంది. ప్రజలను తప్పుదారి పట్టించేందుకు తప్పుడు ఆరోపణలు, అసత్య ప్రచారాలు నిర్వహిస్తుందని విమర్శించారు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సమస్యలను పరిష్కరించడానికి, గత పాలనలో జరిగిన అవినీతిని బయటపెట్టడానికి, తెలంగాణకు న్యాయం జరిగేలా చూడడానికి అంకితమై పని చేస్తోంది. అటువంటి సమయంలో, భువనగిరి ఎంపీపై బీఆర్ఎస్ పార్టీ చేస్తున్న అసత్య ఆరోపణలు రాజకీయ కుట్రలో భాగమేనని దుయ్యబట్టారు. ఈ తప్పుడు



ప్రచారాలను బీఆర్ఎస్ మానుకోవాలి. లేకపోతే తగిన సమయంలో తగిన బుద్ధి చెప్పడం తప్పదు. ప్రజల కోసం పోరాడే నాయకులను దూషించేవారిపై తగిన చర్యలు తీసుకోవడం ఖాయం. ప్రజలు నిజాన్ని తెలుసుకోవాలి, బీఆర్ఎస్ పార్టీ అసత్య ప్రచారాలను నమ్మకుండా, ప్రజా సేవలో ఉన్న నాయకులకు ఎల్లప్పుడూ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మద్దతు మద్దతుగా ఉండి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక మెజార్టీ గెలుపు కోసం కృషి చేయాలని కోరారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం

**- డిసిసి ఉపాధ్యక్షుడు యాచారం వెంకటేశ్వర్ గౌడ్..**



మాడ్గుల ఫిబ్రవరి 14 (నిజం చెపుతాం): ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు గొప్ప వరం అని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు యాచార వెంకటేశ్వర్ గౌడ్ అన్నారు.మాడ్గుల మండలంలోని సుద్దపల్లి గ్రామానికి చెందిన గ్యార శివాని అనారోగ్యంతో బాధపడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధికి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో దరఖాస్తు చేసుకోగా 19500/ రూపాయల మంజూరైన చెక్కును సుద్ధపల్లి గ్రామంలో బాధితురాలికి శుక్రవారం కాంగ్రెస్ నాయకులతో కలిసి అందజేసినట్టు మాజీ సర్పంచ్ గ్యార నరసింహ తెలిపారు. ఈ కార్యక్రమంలో కొప్పుల శేఖర్ గౌడ్,దేవరకొండ శ్రీనివాస్,డి శ్రీనివాస్,గజ్జ సత్యం గౌడ్, తూముల మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు

## నేరేడుచర్ల లోనూతన గ్రంథాలయ భవనం నిర్మించాలి

**- సామాజిక కార్యకర్త సుంకర క్రాంతికుమార్ .**

నేరేడుచర్ల, ఫిబ్రవరి, 14 ( నిజం చెపుతాం న్యూస్): నేరేడుచర్ల పట్టణంలోని 45 సంవత్సరాల పూర్వం నిర్మించిన గ్రంథాలయ భవనం శిథిలావస్థకు చేరి పాఠకులకు అసౌకర్యంగా ఉన్నందున వెంటనే నూతన గ్రంథాలయ భవనాన్ని నిర్మించాలని పెంచికల్ న్న మాజీ సర్పంచ్, సామాజిక కార్యకర్త సుంకర క్రాంతికుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం గ్రంథాలయాన్ని సందర్శించిన సందర్భంగా మాట్లాడారు. నిరుద్యోగులకు, పాఠకులకు దేవాలయాలుగా విరజిల్లుతున్న ఈ గ్రంథాలయం ప్రస్తుతం నిరుద్యోగ యువతకు ఉపయోగం




లేకుండపోతుందన్నారు. దీంతో నేరేడుచర్ల. పాలకవీడు మండలాలకు చెందిన యువత మిర్యాలగూడ, హుజూర్ నగర్ లైబ్రరీలకు రోజు వెళ్లి చదువుకొని రావాలిసిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు గత ప్రభుత్వం నూతన భవన నిర్మాణం కోసం నిధులు మంజూరు చేసిన నేటికి టెండర్ల ప్రక్రియ పూర్తి కాకపోవడం బాధాకరమన్నారు. ఇప్పటికైన ఉన్నతాధికారులు, రాజకీయ నాయకులు స్పందించి వెంటనే నూతన భవననిర్మాణ పనులు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో జింకల బాస్కర్, కాసాని నాగరాజు, నవీన్, మన్సూర్, వంశీ, నవ్య తదితరులు పాల్గొన్నారు

## దాచారం గ్రామంలో ఉచిత కుట్టు శిక్షణా కేంద్రాన్ని ప్రారంభించిన నేరేడుచర్ల లయన్స్ క్లబ్ సభ్యులు



నేరేడుచర్లఫిబ్రవరి ,14 ( నిజం చెపుతాం న్యూస్):నేరేడుచర్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మండలంలోని దాచారం గ్రామంలో శుక్రవారం ఉచిత కుట్ట శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షుడు జిలకర రామస్వామి, జోన్ చైర్మన్ చల్లా ప్రభాకర్ రెడ్డిలు మాట్లాడుతూ దాచారం గ్రామంలోని పేద మహిళలకు ఉపాధి కల్పన కోసం లయన్స్ క్లబ్ ఉచిత కుట్టు శిక్షణా కేంద్రాన్ని ప్రారంభించిందని, ఈ అవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోని ఆర్థికంగా ఎదగాలని కోరారు. ఈ శిక్షణా కేంద్రం మూడు నెలలు కొనసాగుతుందని తెలిపారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు ఎడవెల్లి సత్యనారాయణ రెడ్డి, గుండ్రెడ్డి సైదిరెడ్డి, పురుషోత్తం రెడ్డి, చింతకుంట్ల పూర్ణచంద్రా రెడ్డిడ, ఉప్పాల లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బూరుగడ్డ దేవాలయంలోగోమాత పూజ

హుజూర్ నగర్ ఫిబ్రవరి 14 నిజం చెపుతాం న్యూస్ శ్రీ ఆది వరాహ లక్ష్మి నరసింహ వేణుగోపాల స్వామి దివ్య క్షేత్రము బూరుగడ్డ లో ప్రతి శుక్రవారం గోపూజ కార్యక్రమం జరుగును, సందర్భంగాలి ఉదయం 10 గంటలకు గోపూజ కార్యక్రమం జరిగినది,తదుపరి దేవాలయంలో శ్రీ గోదా వేణుగోపాల భజన మండలి వారిచే అత్యంత వైభవోపేతముగా భజన కార్యక్రమం జరిగినది,ఈ కార్యక్రమంలో ఆలయ ఛైర్మెన్ యరగాని గురవయ్య, ధర్మకర్తలు గంధం అంజయ్య, తిపిరిశెట్టి హరీష్ కుమార్, మేరీగా కవిత, వేముల నరసింహారావు, కోల కృష్ణ ప్రసాద్, పెనుబేల్లి హనుమంతరావు, అర్చకులు శ్రీ వేదాంతం వినోద్ కుమారా చార్యులు ఆలయ కార్యనిర్వహణ అధికారి ఎంపీ లక్ష్మణరావు, మరియు యరగాని గోపాలం,



మోరిశెట్టి ఉపేందర్ రావ్. గడ్డం నరసింహారావు. అంజయ్య. నవీన్ కుమార్. అనసుర్యమ్మ. ఎలమంచమ్మ,రాధా మహేశ్వరిఆలయ సిబ్బంది అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు,

## కోదాడ లో మొట్ట మొదటి మల్టీ బ్రాండ్ ఆప్టికల్ స్టోర్ సిటి ఆప్టికల్స్ ప్రారంభోత్సవం

**- ప్రముఖ సీనియర్ వైద్య నిపుణులు**



కోదాడ న్యూస్, ఫిబ్రవరి 14 ( నిజం చెపుతాం ) సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం కోదాడ పట్టణ కేంద్రంలో తేదీ. 14-02-2025 శుక్రవారం రోజు న సిటి ఆప్టికల్స్ మల్టీ బ్రాండ్ ఆప్టికల్ స్టోర్ ను శు క్రవారం డాక్టర్ జాస్తి సుబ్బారావు ప్రముఖ సీనియర్ వైద్య నిపుణులు వారి చేతుల మీదుగా ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనం నివసిస్తున్న ఈ పరిసర ప్రాంతాలలో భయంకరమైన కాలుష్యం, దుమ్ము, దూళి, పొగ, బూడిద తో నిండి అతి చిన్న వయసులోనే కంటిచూపు పోగొట్టుకుంటున్న ఈ సమయంలో అతి చిన్న పిల్లవాడి నుండి పండు ముసలి అవ్వ తాత వరకు వారు బ్రతికున్నంత కాలం వారి కనులతో ఈ ప్రపంచాన్ని చూడగల శక్తిని ప్రతి ఒక్కరికి అందించాలని ఆ భగవంతుని యొక్క సంకల్పంతో షేక్ కరీం మరియు ఖాసీం బ్రదర్స్ కి ఆ భగవంతుడు మంచి ఆలోచన శక్తిని ఇచ్చి కోదాడ పట్టణమే కాకుండా ఈ నియోజకవర్గ పరిసరాలలో నివసిస్తున్న ప్రజలకు అణువు, పరమాణువు నుండి ఈ ప్రపంచాన్నే కంటి చూపుతో చూడగలిగిన శక్తిని ప్రసాదించాలని ఆ భగవంతుని యొక్క ఆలోచనలు, వారు సహృదయంలో కలబోసుకుని కోదాడ ప్రాంత ప్రజలకు రేబాన్, క్రిజాల్, ఓటు, ఫాస్ట్రాక్ తదితర అంతర్జాతీయ కళ్ల జోళ్ళ బ్రాండ్ లు అందుబాటులో తెచ్చినందుకు అభినందనలు తెలిపారు. హుజూర్ నగర్ రోడ్డు లో తమ సొంత భవనంలోని కె.కె.ప్లాజాలో షేక్ కరీం మరియు ఖాసీం బ్రదర్స్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన సిటి ఆప్టికల్స్ మల్టీ బ్రాండ్ ఆప్టికల్ స్టోర్ లో అన్ని రకాల కళ్ళ జోళ్ళను అతి తక్కువ ధరలకు అందించే ఉద్దేశంతో సిటీ ఆప్టికల్స్ ను ఏర్పాటు చేయడం మంచి పరిణామం అన్నారు. ఇటువంటి అవకాశాన్ని కోదాడ పట్టణ ప్రజలు మరియు కోదాడ నియోజకవర్గం చుట్టుపక్కల గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సిటీ ఆప్టికల్స్ వారు వ్యాపార రంగంలో మంచిగా రాణించాలని,దినదినాభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్,సూర్యాపేట జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కారింగుల అంజన్ గౌడ్,లెఫ్ట్ కెనాల్ మాజీ చైర్మన్ టీపీసీసీ డెలికేట్ చింతకుంట్ల లక్ష్మి నారాయణ రెడ్డి,కోదాడ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావువీరారెడ్డి, బైరు భాస్కర్ గౌడ్, ఉట్కూరి సుధాకర్ మరియు స్థానిక డాక్టర్స్ పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే కిషోర్ ఆశీర్వాదం తీసుకున్న గోపగాని రమేష్



తుంగతుర్తి ఫిబ్రవరి 14 నిజం చెపుతాం తుంగతుర్తి మాజీ గ్రంథాలయ చైర్మన్ గోపగాని రమేష్ గౌడ్ జన్మదినం పురస్కరించుకొని శు క్రవారం నల్గొండలోని మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ ఇంట్లో మర్యాదపూర్వకంగా కలిసి ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది. పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని రమేష్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ యువజన నాయకులు గోపగాని శ్రీనివాస్, చెరుకు పరమేష్, తడకమల రవికుమార్ ,శ్రీకాంత్ ,సాయి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా చక్రస్నానం

హుజూర్ నగర్ ఫిబ్రవరి 14 నిజం చెపుతాం న్యూస్ హుజూర్నగర్ పట్టణ పరిధిలోని ఫణిగిరి గట్టుపై వేంచేసి ఉన్న శ్రీ సీతారామచంద్ర స్వామి వారి బ్రహ్మోత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. దీనిలో భాగంగా శుక్రవారం నాలుగో రోజు చక్ర పెరుమాళ్ల చక్రస్నాన ఘటం వైభవంగా నిర్వహించారు. ఆలయంలోని చక్ర పెరుమాళ్ళ ఉత్సవమూర్తులను పల్లకిలో వేంచేసి పట్టణంలోని వేణుగోపాల స్వామి దేవాలయానికి మేళతాళాలతో తీసుకొని వచ్చి ఆలయంలో అష్టదిక్పాలకులకు బలి ప్రసాదాన్ని అందించారు. గట్టు మీద ఉన్న ఆలయ కోనేరులో స్వామి వారు స్నాన మాచరిస్తున్న సమయంలో భక్తుల హర్షధ్వనాలు మార్మోగాయి. కళ్యాణోత్సవం సందర్భంగా గట్టుమీద కళావేదికపై సప్తస్వర శ్రీనివాస భజన మండలి వారు పాడిన పాటలు ప్రేక్షకులను మంత్రముగ్ధుల్ని చేశాయి. ప్రధానంగా సీనియర్ కళాకారులు భద్రయ్య చారి, కంబాల శ్రీనివాస్, నాగేందర్, వెంకటరామయ్య, దామోదరా చార్యులు పాడిన కీర్తనలు, పద్యాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా రామా నిన్నే నమ్మితి రా, గోవిందా గోవిందా లాంటి కీర్తనలు సభ్యులను విశేషంగా ఆకట్టుకున్నాయి. వికాస తరంగిణి మహిళలు శ్రీ విష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణం చేశారు. గట్టు పైన భక్తులకు వైద్య సేవలు



అందించడానికి మండల వైద్య సిబ్బంది శిబిరాన్ని ఏర్పాటు చేశారు. రంగస్థల కళాకారుల సంక్షేమ సంఘం అధ్యక్షులు 72 ఏళ్ల దొంతగాని సత్యనారాయణ 18 ఏళ్ల బాల బాలికలతో ప్రదర్శించిన నృత్యం సభ్యులను విశేషంగా ఆకట్టుకుంది. సాయంత్రం సదస్యం, నిత్య హెూమం, పూర్ణాహుతి వంటి వైదిక క్రతువులను యాగ్నీకులు నిర్వహించి, ధ్వజస్తంభానికి అలంకరించిన ధ్వజపటాన్ని అవరోహణ చేశారు. తదనంతరం పరివార దేవతలైన అష్టదిక్పాలకులకు మౌన బలి నిర్వహించినారు. ఇట్టి కార్యక్రమంలో ఈ.ఓ గుజ్జుల కొండారెడ్డి, యాగ్నీకులు వేదాంతం మోహన కృష్ణమా చార్యులు, అర్చకులు మురళీకృష్ణమా చార్యులు, స్థానా చార్యులు, దేవాలయ సిబ్బంది, మహిళలు కళాకారులు, దేవాలయ అభివృద్ధి సమితి సభ్యులు పాల్గొన్నారు.